RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,
సంపుటి: 16 | సంచిక : 56 | బుధవారం 10. 6. 2026 | ఎడిటర్ : జెరిపోతుల సంపత్ | పేజీలు : 8 | వెల: 2.00

తెలంగాణ వాణి
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

## ఆర్అండ్‌బీ ఈఎన్‌సీ మోహన్ నాయక్ నివాసంలో ఏసీబీ సోదాలు

- మోహన్ నాయక్ ఇంటితోపాటు 15 ప్రాంతాల్లోని ఆయన బంధువుల నివాసాల్లో ఏకకాలంలో తనిఖీలు
- అతడి ఇంట్లో 20కి పైగా విదేశీ మద్యం సీసాలు గుర్తింపు
- ఇంట్లో రూ.60లక్షల నగదు గుర్తించాం.. ఏసీబీ జాయింట్ డైరెక్టర్



## పాక్‌ది కపట వైఖరి.. ఐరాసలో భారత్

- ప్రస్తుత పరిస్థితులపై ఐరాస భద్రతామండలిలో సమావేశం
- గ్రవాదులకు మద్దతిస్తూ భారత్‌పై నిందలు వేసేందుకు పాక్ చేసిన అన్ని ప్రయత్నాలను తిప్పికొట్టారు.





## 100కు చేరిన ఎబోలా మృతులు

- ఆఫ్రికాలో ఎబోలా పాజిటివ్ కేసుల సంఖ్య 550కి చేరగా, ఇప్పటివరకు 101 మంది మరణం
- వలం గత 24 గంటల్లోనే కొత్తగా 35 పాజిటివ్ కేసులు,
- 10 మరణాలు నమోదు కావడం
- వ్యాధి తీవ్రతను
- ఈ ఎబోలా వ్యాప్తిని 'అంతర్జాతీయ ఆరోగ్య అత్యవసర పరిస్థితి

## తెలంగాణకు భారీ వర్ష సూచన

- భారత వాతావరణ విభాగం వెల్లండి
- ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో తీవ్రమైన వర్షాలు
- రాత్రి వరకు అక్కడక్కడా తేలికపాటి జల్లులు పడే అవకాశం





# మహిళలతో పెట్టుకుంటే ఎవరైనా అధికారంలో ఉంటారా?

## ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి

- మన సంస్కృతి, సంప్రదాయల్లో మహిళలకు ప్రత్యేక గుర్తింపు
- వ్యవసాయానికి ప్రాణవాయువు ఆడబిడ్డలే..
- భాజపా అధ్యక్ష పదవిని ఒక్కసారైనా మహిళలకు ఇచ్చారా?
- అందుకే ఆడపిల్లల డ్రాప్ అవుట్స్ తగ్గాయ్..
- స్వయం సహాయక బృందాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ
- మహిళలకు ఇవ్వాల్సిన రూ.4వేల కోట్ల సున్నా వడ్డీ నగదును గత ప్రభుత్వం చెల్లించలేదు.

సికింద్రాబాద్: మన సంస్కృతి, సంప్రదాయల్లో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. స్వయం సహాయక బృందాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ చేసిన సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన మహిళాశక్తి సభలో సీఎం పాల్గొని ప్రసం గించారు. "ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు గుర్తింపు ఉంటుంది. మహిళలకు ఇవ్వాల్సిన రూ.4వేల కోట్ల సున్నా వడ్డీ నగదును గత ప్రభుత్వం చెల్లించలేదు. మహిళలతో పెట్టుకున్న ఎవరైనా అధికారంలో ఉంటారా? మహిళలతో పెట్టుకున్నందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయింది. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ఆర్టీసీకి రూ.10,500 కోట్లు చెల్లించాం" అన్నారు. "అందరికంటే ముందుంటామని మహిళలు నిరూపిస్తున్నారు. వ్యవసాయానికి ప్రాణవాయువు ఆడబిడ్డలు. ఆడబిడ్డ పుడితే.. మహాలక్ష్మి వచ్చిందని సంతో షపడే సంస్కృతి మనది. మన సంస్కృతి, సంప్రదాయాల్లో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉంది.

# పీవోకేలో ఘర్షణలు.. 30 మందికి పైగా మృతి

- పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో పలుచోట్ల ఉద్రిక్త పరిస్థితులు
- హింసాత్మక ఘటనల్లో మొత్తంగా 200 మందికిపైగా గాయపడినట్లు వార్తా కథనాలు
- రావల్‌కోట్ ప్రాంతంలో రెండు రోజుల క్రితం భద్రతా దళాలు జరిపిన కాల్పుల్లో ఓ వ్యాపారి ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఉద్రిక్తతలకు దారి



## తెలంగాణలో 22 జిల్లాల్లో సర్వే

- కౌలు రైతుల పరిస్థితిపై క్షేత్రస్థాయిలు సర్వే రిపోర్ట్ రిలీజ్
- రైతుల గుర్తింపు సాధన కమిటీ సంయుక్తంగా నిర్వహించిన విస్తృత సర్వే
- మొత్తం 1,816 మంది కౌలు రైతులను ప్రతినిధులు వ్యక్తిగతంగా కలిసి, వారి ఆర్థిక, సామాజిక పరిస్థితులపై పూర్తి వివరాలు సేకరణ
- ఈ నివేదిక విడుదల చేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ప్రొఫెసర్ హరగోపాల్, కాంగ్రెస్ నేత కోదండరెడ్డి, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి
- ప్రభుత్వ సాయం అందక కౌలు రైతులు అప్పుల ఊబిలో



## 147 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాం..

- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 147 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- రూ.35,077 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ
- రాష్ట్రంలో 65.91 లక్షల ఎకరాల్లో 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం
- తాము 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశం

## రైతుల నుంచి ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేస్తున్నాం : భట్టి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- డిచిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది
- 72 లక్షల టన్నుల ధాన్యం సేకరించి రూ.14వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం



## నీట్ రీ-ఎగ్జామ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నాం

- కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్
- దేశవ్యాప్తంగా జూన్ 21న జరగబోయే నీట్ రీ-ఎగ్జామ్
- పరీక్షల నిర్వహణ తీరు, భద్రతా ఏర్పాట్ల పూర్తి
- పరీక్షల నిర్వహణ సంస్థను మరింత బలోపేతం
- డైరెక్టర్ల స్థాయితో పాటు పలువురు కొత్త అధికారులను నియమించాం,
- పరీక్షల సజావుగా నిర్వహణ కోసం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు
- విద్యార్థులంతా ఎలాంటి ఆందోళన చెందకుండా కేవలం తమ చదువుపైనే శ్రద్ధ పెటాలి




## ప్రాజెక్టులకు ఎక్కడ అడ్డు పడ్డానో నిరూపిస్తే రాజీనాకు సిద్ధం

- రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి చాలెంజ్
- ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే కేంద్ర ప్రభుత్వంపై దాడి



## మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ

తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు గట్టి షాక్ తగిలింది. మధ్యప్రదేశ్ నుంచి ఆమె రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్ వేయగా.. రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. కేసుల వివరాలను ఆమె అఫిడవిట్‌లో వెల్లడించకుండా దాచిపెట్టినందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. మీనాక్షి నటరాజన్ కేసుల వివరాలను దాచిపెట్టినట్లు భాజపా చేసిన ఫిర్యాదు మేరకు రిటర్నింగ్ అధికారి ఆమె నామినేషన్ తిరస్కరించారు.



# సీపీఐ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**మండల ప్రజలకు సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు పిలుపు**




**జూలూరుపాడు, జూన్ 9 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
సీపీఐ ఆధ్వర్యంలో నేడు ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు మండల ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని, ప్రజల సమస్యలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని, మరోవైపు సామాన్య ప్రజలపై భారాలు మోపుతూ వారి జీవన ప్రమాణాలను దెబ్బతీస్తోందని విమర్శించారు. నేడు నిర్వహించే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి మండల వ్యాప్తంగా యువకులు, రైతులు, కార్మికులు, గ్రామస్తులు, సీపీఐ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# గీతంలో 'తల్లి పేరిట మొక్క' కార్యక్రమం

**మొక్కలు నాటిన గీతం ఉన్నతాధికారులు, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు**




**పటాన్ చెరు, జూన్ 9,(తెలంగాణ వాణి రిపోర్టర్)**
దేశవ్యాప్త 'తల్లి పేరిట ఒక మొక్క' (ఏక్ పేడ్ మా కే నామ్) లో భాగంగా, హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ఈ ప్రచారం, పర్యావరణ సుస్థిరత, జీవావరణ స్పృహను ప్రోత్సహిస్తూ, తమ తల్లుల గౌరవార్థం ఒక మొక్కను నాటమని పౌరులను ప్రోత్సహిస్తోంది. విశ్వ విద్యాలయ ఉన్నతాధికారులు– (గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం–క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్) వివిధ గీతం స్కూళ్ల అధిపతులు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, ప్రాంగణంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చని, ఆరోగ్యకరమైన భవిష్యత్తును సృష్టించడం పట్ల గీతం యొక్క నిబద్ధతను ఈ చొరవ పునరుద్ఘాటించింది. వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో, జీవవైవిధ్యాన్ని పెంపొందించడంలో, సుస్థిర జీవనాన్ని ప్రోత్సహించడంలో మొక్కలు నాటడం యొక్క ప్రాముఖ్యతను ఇందులో పాల్గొన్న ఉన్నతాధికారులు నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమం ప్రకృతి పట్ల శ్రద్ధ, పోషణ, బాధ్యత వంటి విలువలను ప్రతిబింబిస్తూ, తల్లులకు ఒక ప్రతీకాత్మక నివాళిగా కూడా నిలిచింది. మొక్కల పెంపకం కార్యక్రమం, సుస్థిరత, సామాజిక బాధ్యతను ప్రోత్సహించడానికి గీతం హైదరాబాదు చేస్తున్న నిరంతర ప్రయత్నాలకు ఒక నిదర్శనంగా నిలుస్తుంది. ఇది పర్యావరణ పరిరక్షణ, దేశ నిర్మాణానికి అర్థవంతంగా తోడ్పడేలా గీతం సిబ్బందిని ప్రేరేపిస్తోంది.

# గండి గూడెం చెరువు అభివృద్ధికి చర్యలు

- కాలుష్యకారక జలాలు చేరకుండా ప్రత్యేక కాలువ
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్ చెరు, జూన్ 9, (తెలంగాణ వాణి రిపోర్టర్)**
అమీన్పూర్ డివిజన్ పరిధిలోని గండిగూడెం చెరువు లోకి కాలుష్య జలాలు చేరకుండా ప్రత్యేక కాలువ నిర్మించనున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం గండి గూడెం చెరువులో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ప్రధానంగా చెరువు అలుగు పెంచడం మూలంగా సమీపంలోని ఖాజిపల్లి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షాకాలంలో నీటిమట్టం పెరిగి ఇళ్ళలోకి నీళ్లు చేరుతున్నాయని ఇటీవల ప్రజలు తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందని పేర్కొన్నారు. అలుగు మట్టాన్ని పూర్వస్థితికి తీసుకుని రావడంతో పాటు, పరిశ్రమల నుండి కాలుష్య జలాలు చెరువులోకి చేరకుండా చెరువు సమీపం నుండి ప్రత్యేక కాలువ నిర్మించి వాటిని బయటకు పంపించడం జరుగుతుందని తెలిపారు. పరిశ్రమలు కాలుష్య జలాలు వదలకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్, రాజు, గణేష్, నవీన్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్, జూన్ 9 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ కార్పొరేట్ స్థాయి విద్యతో పాటు నాణ్యమైన ఆహారం, మెరుగైన వసతులు అందేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. పాఠశాలలు త్వరలో పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం కలెక్టరేట్‌లో విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేలా విద్యాబోధన సాగాలని సూచించారు. ఇప్పటికే మండలాలకు పాఠ్యపుస్తకాల పంపిణీ దాదాపు పూర్తయిందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాలను మరింత మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అన్ని పాఠశాలలు, వసతి గృహాలు, వంటశాలల్లో విస్తృత స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతున్నందున, వసతి గృహాల్లో నిల్వ ఉన్న ఆహార పదార్థాల గడువు తేదీలను పరిశీలించి, గడువు ముగిసిన లేదా నాసిరకం సరుకులను వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నాణ్యమైన భోజనం అందించడంలో మెస్ కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని, విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ఆహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. స్టోర్‌రూమ్‌లలో కూరగాయలు, ఇతర వస్తువులను సక్రమంగా నిల్వ చేయాలని తెలిపారు. వంట సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, తప్పనిసరిగా మాస్కులు, ఏప్రాన్‌లు, తల టోపీలు ధరించాలని ఆదేశించారు. వంట పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రపరచడంతో పాటు వంటశాలల్లో మిగిలిన ఆహారం, చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించి పరిశుభ్రతను కాపాడాలని సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వసతి గృహాల్లో ఏఎన్ఎంలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ అధికారులు దయానంద్, అంబాజీ, శ్రీనివాస్,





ఎంఈఓలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొమురం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

**చర్ల, జూన్ 9 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
చర్ల మండల పరిధి కేశపురంలో గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన గిరిజన వీరుడు కొమురం భీమ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ తెల్లం వెంకట్రావు కు చర్ల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ నాయుడు శాలువా కప్పి సాదరంగా ఆహ్వానించగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు స్వాగతం తెలిపారు. కొమురం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, గిరిజనుల హక్కులు, స్వాభిమాన పరిరక్షణ కోసం పోరాడిన




కొమురం భీమ్ సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలు, త్యాగాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన కొమురం భీమ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, సమానత్వం సాధనకు ఆయన చూపిన మార్గం నేటికీ మార్గదర్శకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొమురం భీమ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని నాయకులు ఆకాంక్షించారు.

# భక్తి శ్రద్దలతో అధిక మాస అన్నపూజా సామూహిక కుంకుమార్చన మహోత్సవము



**రాజాపేట జూన్ 9 (తెలంగాణ వాణి విలేకరి)**
రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరములో అధికమాసం సందర్భంగా సోమవారం రాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శాశ్వత బియ్యం దాత పుల్లూరు ఉపేందర్ సూర్య కళ దంపతులు, దాతల సహకారంతో నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వైదిక కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయంగా ఘనంగా నిర్వహించారు. చల్లూరు గ్రామ సర్పంచి భీమగాని రూప బాలనర్సయ్య గౌడ్ దంపతులు, నాల్ల శేఖర్ పద్మ దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వైదిక బ్రాహ్మణోత్తములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ భక్తుల నిర్దేశించి మాట్లాడుతూ.. అధికస్య అధికం ఫలం అని, అధికమాసంలో చేసే ఏ చిన్న పూజా కార్యక్రమం అయినా అధిక ఫలం కలుగజేస్తుందని, అధికమాసంలో చేసే శివ పూజ విశేష ఫలితాలను ఇస్తుందని వివరించారు. భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. సామూహిక అల్పాహార కార్యక్రమం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తి భావంతో నిండిపోయింది.

# ఎమ్మెల్యే రాజీనామా చేసి మళ్లీ గెలవాలి: నవతా రెడ్డి

**హైదరాబాద్/శేరిలింగంపల్లి, జూన్ 9 (తెలంగాణ వాణి)**
: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్న అభివృద్ధి పనుల శంకుస్థాపన సభ విఫలమైందని, ఆ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తమపై ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకురాలు బొబ్బ నవతా రెడ్డి విమర్శించారు. దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ గెలిచి తన సత్తా నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. సీఎం సభకు ప్రజలు రాకపోవడాన్ని ప్రతిపక్షాలపై నెట్టడం సరికాదన్నారు. ప్రజల మధ్య బీఆర్ఎస్ నాయకులు నిరంతరం ఉంటుండటాన్ని చూసి ఎమ్మెల్యే అసహనంతో మాట్లాడుతున్నారని ఆరోపించారు. టీడీపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్



పార్టీల్లో కొనసాగిన గాంధీకి రాజకీయ స్థిరత్వం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ పేరును ప్రస్తావించే నైతిక హక్కు ఎమ్మెల్యే గాంధీకి లేదని నవతా రెడ్డి పేర్కొన్నారు.

# ఇస్నాపూర్ మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు కేటాయించాలి

**మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేసిన నీలం మధు ముదిరాజ్**

**పటాన్‌చెరు, జూన్ 9 (తెలంగాణ వాణి):**
ఇస్నాపూర్ మున్సిపాలిటీని ప్రత్యేకంగా పరిగణించి అభివృద్ధి పనుల కోసం అదనపు నిధులు కేటాయించాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ కోరారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరైన జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల వివేక్ వెంకటస్వామిని ఇస్నాపూర్ చౌరస్తాలో కలిసి ఘనంగా స్వాగతం పలికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, చిట్కుల్ పరిధిలోని 329 కాలనీ, ఇస్నాపూర్ ఇందిరమ్మ కాలనీలలో పేదలకు గతంలో కేటాయించిన గృహ స్థలాల్లో మౌలిక వసతుల కొరత ఉందన్నారు. అంతర్గత రహదారులు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు, తాగునీటి సౌకర్యం, ఇంటి నంబర్లు, విద్యుత్ మీటర్ల ఏర్పాటు వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే జాతీయ రహదారి నుంచి లక్డారం––బ్యాతోల్––రుద్రారం––ఏర్థనూర్ వరకు రహదారి అభివృద్ధితో



పాటు ఇరువైపులా హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రూ.15 కోట్ల నిధులతో పనులు ప్రారంభమైనట్లు వివరించిన ఆయన, మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాట శ్రీనివాస్ గౌడ్, నారాయణదాసు, మన్నె రాఘవేందర్, వెంకటేష్ నాయక్, నర్సింహారెడ్డి, గోపాల్, దస్తగిరి, మణికంఠ, వల్లపు వెంకటేష్, మురళి, మహేష్, అనిల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు కబడ్డీ డ్రెస్‌లు పంపిణీ చేసిన బీజేపీ నాయకురాలు కొండ మీరాతాయి

**నాగిరెడ్డిపేట, జూన్ 9 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నాగిరెడ్డిపేట మండలంలోని గోపాల్పేట గ్రామ క్రీడాకారులకు బీజేపీ నాయకురాలు కొండ మీరాతాయి మంగళవారం కబడ్డీ డ్రెస్‌లను అందజేశారు.తాడ్వాయి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ డ్రెస్‌లను పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మీరాతాయి మాట్లాడుతూ, క్రీడలు యువతలో ఆరోగ్యాన్ని పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని అన్నారు.భవిష్యత్తులో కూడా క్రీడాకారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల నుంచి



ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు హనుమాన్లు, నాయకులు నారాయణపాల్గొన్నారు.






# తెల్లాపూర్‌లో ప్రొ. జయశంకర్ బడిబాట కార్యక్రమం

**తెల్లాపూర్, జూన్ 9 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రొ. జయశంకర్ బడిబాట కార్యక్రమం జడ్పీ హైస్కూల్ తెల్లాపూర్ ప్రధానోపాధ్యాయులు టి. భాస్కర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గ్రామంలో ఇంటింటికి వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల వయస్సు గల పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లి దండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య, డిజిటల్ తరగతులు, మెరుగైన మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను వివరించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ వేదికలని, విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తున్నామని ఉపాధ్యాయులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో మరింత అవగాహన కల్పించి, ఎక్కువ మంది విద్యార్థులను చేర్పించడం బడిబాట కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి. హరి శంకర్, టి. రాజేశ్వర్, బి.కె. రజిత సాగర్, వి. భూపాల్ రెడ్డి, బి. మహేశ్వర్, బి. ప్రవీణ్ కుమార్, రత్న కుమార్, అనూరాధ, ప్రగతి విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల అర్హుల గృహాలను పరిశీలించిన ఎంపీడీవో ప్రవీణ్ కుమార్



**నాగిరెడ్డిపేట మండలం, జూన్ 9 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని వదలపర్తి గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులైన లబ్ధిదారుల గృహాలను ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అర్హులైన కుటుంబాల ఇళ్లను సందర్శించిన ఆయన, వారి నివాస పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటిని నమోదు చేసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు ఈ పరిశీలన చేపట్టినట్లు పేర్కొన్నారు. అర్హుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు వాటిని నమోదు చేసి తగిన చర్యలు చేపడతామని తెలిపారు.

## కాంగ్రెస్ బీఎల్ఏల శిక్షణ కార్యక్రమం విజయవంతం




**కొమురవెల్లి, జూన్ 9 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జనగామ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో పసరమడ్ల గ్రామంలోని ఉషోదయ కన్వెన్షన్‌లో మంగళవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్స్ (బీఎల్ఏ) శిక్షణ కార్యక్రమం విజయవంతమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, బూత్ స్థాయి నుంచే పార్టీ బలోపేతం సాధ్యమవుతుందని, కార్యకర్తలు ప్రజలతో నిరంతరం మమేకమై పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. బీఎల్ఏలు పార్టీకి వెన్నెముకలని, వారి పనితీరు ఎన్నికల్లో కీలకమని పేర్కొన్నారు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ విజయానికి బూత్ స్థాయి సంస్థాగత నిర్మాణమే పునాదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి బూత్‌లో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో ట్రైనర్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి పాల్గొని బీఎల్ఏల బాధ్యతలు, ఓటరు జాబితా పరిశీలన, ఎన్నికల నిర్వహణ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రఘునాథపురంలో బడిబాట కార్యక్రమం



**రాజపేట, జూన్ 9 (తెలంగాణ వాణి విలేకరి):**
రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింటా తిరుగుతూ బడిబాట ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాల్లోనూ తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, బ్యాగులు, షూస్ అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జంగ వెంకట నర్సమ్మ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభిస్తున్నందున మంజూరైన టీచర్, ఆయా పోస్టులకు అర్హులైన అభ్యర్థులు ఈ నెల 16లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమ సత్తిరెడ్డి, జూకంటి కరుణాకర్, చింతకింది శ్రీనివాస్, కీర్తి సరిత, ఇండ్ల రామచందర్, అంగన్‌వాడీ టీచర్ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని జహీరాబాద్ మీదుగా మళ్లించాలి



**జహీరాబాద్, జూన్ 9 (తెలంగాణ వాణి):**
హైదరాబాదు--ముంబై బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టును జహీరాబాద్ మీదుగా మళ్లించి, ఇక్కడ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ 27వ వార్డు కౌన్సిలర్ నామ స్రవంతి రవికిరణ్ నేతృత్వంలోని బృందం మాజీ ఎంపీ బీబీ పాటిల్‌కు వినతిపత్రం అందజేసింది. జహీరాబాద్ పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో మెరుగైన రవాణా సదుపాయాలు అవసరమని వారు పేర్కొన్నారు. దీనిపై స్పందించిన బీబీ పాటిల్, కేంద్ర రైల్వే మంత్రి, సంబంధిత అధికారులతో మాట్లాడి జహీరాబాద్‌కు అనుకూలంగా చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలే అందించాలి

### అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు : కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్, జూన్ 9 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మాత్రమే అందించాలని, నిర్ణీత ధరలకు మించి వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా హెచ్చరించారు. సోమవారం సాయంత్రం సోన్ మండల కేంద్రంలోని బాలకిషన్ ఫర్టిలైజర్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువులు, విత్తనాల నిల్వలు, క్రయవిక్రయాల రిజిస్టర్లు పరిశీలించి, ఆన్‌లైన్ వివరాలతో సరిపోల్చారు. రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ నకిలీ విత్తనాలు విక్రయించరాదని, నాణ్యమైన విత్తనాలనే అందించాలని ఆదేశించారు. అలాగే ఎరువులు, విత్తనాలను నిర్ణీత ధరలకే విక్రయించి, ప్రతి కొనుగోలుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని సూచించారు. ఎరువులు, విత్తనాల కృత్రిమ కొరత సృష్టించడం, నకిలీ ఉత్పత్తుల విక్రయం, అధిక ధరల వసూళ్లను సహించబోమని హెచ్చరించారు. అనంతరం డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తనిఖీలలో జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, తహసీల్దార్ సంతోష్, వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి పాఠశాలలో 10 శాతం ప్రవేశాల పెరుగుదల సాధించాలి

- జీరో పాఠశాలల్లో ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి
- కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ఏటూరునాగారం, జూన్ 9 (తెలంగాణ వాణి):**
జిల్లాలోని ప్రతి పాఠశాలలో కనీసం 10 శాతం విద్యార్థుల ప్రవేశాల పెరుగుదల సాధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. జీరో విద్యార్థులున్న పాఠశాలల్లో నమోదుల పెంపునకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థుల నమోదు, విద్యా నాణ్యత, ఎఫ్ఎల్ఎన్ మిషన్, ఎఫ్ఆర్ఎస్ హాజరు, బడిబాట కార్యక్రమం, పాఠశాలల పునఃప్రారంభ ఏర్పాట్లపై పాఠశాల, ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన



సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్న విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేస్తూ బడిబాట కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. గ్రామాల వారీగా పాఠశాల వయస్సు పిల్లలను గుర్తించి వారందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. కేవలం 12 మంది విద్యార్థులతో ఉన్న చిన్నబోయినపల్లి పాఠశాల నమోదు ప్రస్తుతం 120 మందికి చేరడం ఆదర్శనీయమని కలెక్టర్ ప్రశంసించారు. ఇలాంటి విజయవం తమైన నమూనాలను ఇతర పాఠశాలలు కూడా అనుసరించాలని సూచించారు. ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) మిషన్‌ను సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల్లో ప్రాథమిక చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను పెంపొం దించాలని పేర్కొన్నారు. పాఠశాలల పునఃప్రారంభానికి ముందే తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, ఫర్నిచర్ తదితర మౌలిక సదుపా యాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి పాఠశా లను అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, ఉపాధ్యా యులు సమయపాలనతో విధులు నిర్వహించాలని సూచించారు. నిర్లక్ష్యం వహించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి పొదెం వీరయ్య ఆర్థిక సాయం



**దుమ్ముగూడెం, జూన్ 9 (తెలంగాణ వాణి)**
దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీ పరిధిలోని ములిమడుగు గ్రామానికి చెందిన సోయం సీతమ్మ ఇంటికి ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధమై నష్టం వాటిల్లిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సోమవారం గ్రామాన్ని సందర్శించిన ఆయన అగ్నిప్రమాదం వల్ల జరిగిన నష్టంపై వివరాలు తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ, కష్టకాలంలో బాధిత కుటుంబాలకు తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ, జిల్లా నాయకులు కనుబుద్ది దేవ, వాసిరెడ్డి సాంబశివరావు, కొలపూడి వరుణ్, తెల్లం భీమరాజు తదితరులు పాల్గొన్నారు

## మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జూన్ 9 (తెలంగాణ వాణి)**
ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. మంగళవారం సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని రాజుల స్వామి నగర్, సిద్ధార్థ్ నగర్, జై శ్రీరామ్ నగర్, మరాఠీ బస్తీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూగర్భ డ్రైనేజీ, పారిశుధ్యం, వరద నీటి పారుదల, సీసీ రోడ్లు, నాలాల సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత 12 ఏళ్లలో కోట్లాది రూపాయలతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, సుభాష్ నగర్ డివిజన్‌తో పాటు నియోజకవర్గంలోని



అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి కొనసాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో కొంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లావణ్య, ఈఈ సుబ్రహ్మణ్యం, డీజీఎం శ్రావణి, వివిధ శాఖల అధికారులు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, స్థానిక నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు: విజయ్ నాయుడు

**చర్ల, జూన్ 9 (తెలంగాణ వాణి)**
ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో వ్యవహరిస్తోందని చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ నాయుడు తెలిపారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇళ్ల మంజూరు పేరుతో ప్రజలను మోసం చేసే దళారులను నమ్మి ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బులు చెల్లించవద్దని



హెచ్చరించారు. ఇళ్ల ఎంపిక పూర్తిగా ప్రభుత్వ నిబంధనలు, అర్హత ప్రమాణాల ఆధారంగానే జరుగుతుందని స్పష్టం చేశారు. ఇల్లు మంజూరు చేయిస్తామని చెప్పి ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని విజయ్ నాయుడు పేర్కొన్నారు.

# బదిలీ అధికారులకు ఘన సన్మానం



**మందమర్రి, జూన్ 9 (తెలంగాణ వాణి విలేకరి):**
మందమర్రి ఏరియా జీఎం కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న అధికారులకు మంగళవారం ఘనంగా వీడ్కోలు, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కళ్యాణిఖని ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా సేవలందించి రామగుండం ఏరియాకు జీఎం (సేఫ్టీ)గా పదోన్నతిపై బదిలీ అయిన మల్లయ్య, అలాగే మందమర్రి ఏరియా సీనియర్ పర్సనల్ ఆఫీసర్‌గా పనిచేసి భూపాలపల్లి ఏరియాకు బదిలీ అయిన వంశీని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, మందమర్రి ఏరియా అభివృద్ధి, ఉత్పత్తి లక్ష్యాల సాధనలో బదిలీపై వెళ్తున్న అధికారుల సేవలు విశేషమని కొనియాడారు. నూతన బాధ్యతల్లోనూ వారు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం జి.ఎల్. ప్రసాద్, నూతన కేకేఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంబాబు, కేకే గ్రూప్ ఏజెంట్ ఖదీర్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్-2002 ఓటర్ల మ్యాపింగ్‌ను విజయవంతం చేయాలి: కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్, జూన్ 9 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఎస్ఐఆర్-2002 ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో జిల్లా ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో బీఎల్ఓ, ఎంఆర్ఓల సమక్షంలో తన ఓటును ఎస్ఐఆర్-2002 ఎలక్టోరల్ రోల్‌కు మ్యాపింగ్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లోని 'సెర్చ్ బై ఎలెక్టర్ నేమ్' సదుపాయం ద్వారా పాత ఓటరు వివరాలను సులభంగా గుర్తించి మ్యాపింగ్ పూర్తి చేయవచ్చని తెలిపారు. తెలంగాణలో పాత ఓటరు వివరాలు ఉన్నవారు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వెబ్‌సైట్ ద్వారా కూడా వాటిని



తెలుసుకోవచ్చన్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్ టౌన్, మావల ప్రాంతాల ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మ్యాపింగ్ ప్రక్రియకు జూన్ 24 వరకు గడువు ఉందని, అనంతరం జూన్ 25 నుంచి బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి ఓటరు మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ యజ్వేందర్, బీఎల్ఓ నివేదిత తదితరులు పాల్గొన్నారు.

## తాపీ, సెంట్రింగ్ మేస్త్రీలు భవన నిర్మాణ రంగానికి రెండు కళ్ళు

**ఎల్లారెడ్డి, జూన్ 9 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



తాపీ మేస్త్రీలు, సెంట్రింగ్ మేస్త్రీలు భవన నిర్మాణ రంగానికి రెండు కళ్ల వంటివారని మహామేస్త్రి మర్ల సాయిబాబు అన్నారు. కార్మికుల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, వాటికి కార్మికులు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణం పూర్తికావాలంటే రెండు వృత్తుల కార్మికుల కృషి సమానంగా అవసరమని పేర్కొన్నారు. కార్మికులను విడదీసే వ్యాఖ్యలు చేయడం సరికాదని, ఐక్యతతో ఉంటేనే కార్మికుల ప్రయోజనాలు కాపాడబడతాయని అన్నారు. భవన నిర్మాణ రంగంలోని అన్ని విభాగాల కార్మికులు కలిసి కట్టుగా పనిచేసి ఐక్యతను కొనసాగించాలని సాయిబాబు కోరారు.

## డీసీసీ బ్యాంక్‌ను మరింత లాభాల బాటలో నడిపించాలి

### ఆర్థిక స్థితిగతులపై కలెక్టర్ రాజర్షి షా సమీక్ష



**ఆదిలాబాద్, జూన్ 9 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
సహకార రంగంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డీసీసీబీ)ను మరింత లాభాల బాటలో నడిపించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్, పర్సన్ ఇన్‌చార్జ్ రాజర్షి షా సూచించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో డీఎల్ఎంఆర్సీ, డీఎల్ఈసీ సమావేశాలను నిర్వహించి డీసీసీ బ్యాంక్ ఆర్థిక స్థితిగతులు, ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. బ్యాంకు ఆర్థికంగా మరింత బలోపేతం కావడంతో పాటు రైతులు, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడంతో పాటు సహకార రంగాన్ని బలోపేతం చేసే దిశగా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డీసీసీబీ సీఈఓ సీహెచ్ రవి, నాబార్డ్ డీడీఎం అబ్దుల్ రావూఫ్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల సహకార అధికారి ఎం. సత్యనారాయణ, మంచిర్యాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ రవీందర్, డీజీఎంలు టి. వెంకటేశ్వరస్వామి, జి. భీమేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి మహాసభకు బయలుదేరిన బస్సుకు జెండా ఊపిన ప్రభుత్వ విప్



**నకిరేకల్, జూన్ 9 (తెలంగాణ వాణి):**
హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఇందిరా మహిళా శక్తి మహాసభకు హాజరయ్యే మహిళల కోసం ఏర్పాటు చేసిన బస్సును ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం నకిరేకల్ పట్టణంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలిచి ఆర్థిక, సామాజికంగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. మహిళా సాధికారతే రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

## రైల్వే స్టేషన్‌లో భారీగా గంజాయి పట్టివేత.. ఇద్దరు నిందితుల అరెస్ట్

కామారెడ్డి : కామారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి హన్మంతరావు ఆదేశాల మేరకు మంగళవారం కామారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ అధికారులు రైల్వే స్టేషన్‌లో ముమ్మర తనిఖీలు చేపట్టారు. సంబల్పూర్ నుంచి నాందేడ్ వెళ్లే నాగావళి ఎక్స్‌ప్రెస్ లో తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు అనుమానాస్పద వ్యక్తులు పట్టుబడ్డారు. వారిని తనిఖీ చేయగా వారి వద్ద నుంచి 10 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్ర రాష్ట్రంలోని జాల్నా జిల్లాకు చెందిన సునీల్, ప్రవీణ్ అనే ఇద్దరు నిందితులు ఒడిశాలోని రాయగడలో ఈ ఎండు గంజాయిని కొనుగోలు పాల్గొన్నారు.

## ఏన్కూరు ఎస్‌బీఐలో జనరేటర్ దగ్ధం







**ఏన్కూరు, జూన్ 9 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఏన్కూరు మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు ఆవరణలో ఉన్న జనరేటర్‌లో మంగళవారం అగ్నిప్రమాదం సంభవించింది.మంటలను గమనించిన బ్యాంకు సిబ్బంది వెంటనే అప్రమత్తమై వాటిని అదుపులోకి తీసుకురావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అయితే అప్పటికే జనరేటర్ పూర్తిగా దగ్ధమైంది. కాలిపోయిన జనరేటర్ విలువ సుమారు రూ.6 లక్షలు ఉంటుందని బ్యాంకు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి, అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

## పందిళ్ల బ్రిడ్జి వద్ద హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలి: అయిలేని మల్లికార్జున్ రెడ్డి

**హుస్నాబాద్, జూన్ 9 (తెలంగాణ వాణి ఆర్.సి):**



హుస్నాబాద్-సిద్దిపేట ప్రధాన రహదారిపై ఉన్న పందిళ్ల బ్రిడ్జి వద్ద తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు వెంటనే హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి హుస్నాబాద్ డివిజన్ అధ్యక్షుడు అయిలేని మల్లికార్జున్ రెడ్డి ప్రభుత్వ అధికారులను కోరారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, గత నెల రోజుల్లోనే పందిళ్ల బ్రిడ్జి పరిసర ప్రాంతంలో నాలుగు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా, ఇద్దరు మృతి చెందారని, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు.
జాతీయ రహదారి విస్తరణలో భాగంగా నిర్మించిన కొత్త బ్రిడ్జి వద్ద ప్రమాద సూచికలు, హెచ్చరిక బోర్డులు, వేగ నియంత్రణ సూచనలు లేకపోవడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతోందన్నారు. కొత్త రహదారి పాత రోడ్డుతో పోలిస్తే ఎత్తులో ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అందువల్ల సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పందిళ్ల బ్రిడ్జి వద్ద రోడ్డు భద్రతా చర్యలు చేపట్టి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలి: టిడబ్ల్యూజేఎఫ్



హుస్నాబాద్, జూన్ 9: వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) డిమాండ్ చేసింది. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాల్లో యూనియన్ నాయకులు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సత్తు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, సమాజానికి నిరంతరం సమాచారాన్ని అందించే జర్నలిస్టుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు భారీగా పెరగడంతో జర్నలిస్టుల పిల్లల విద్య భారంగా మారిందని పేర్కొన్నారు. జర్నలిస్టుల పిల్లలకు కనీసం 50 శాతం ఫీజు రాయితీతో పాటు ఉన్నత, సాంకేతిక, వృత్తి విద్యా కోర్సుల్లో ప్రత్యేక కోటా, స్కాలర్‌షిప్‌లు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖుద్రత్ అలీ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టుల కుటుంబాలకు ప్రత్యేక విద్యా సహాయ పథకాలు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ ఉపాధ్యక్షులు యాదగిరి, ఆకుల రాజు, దుబ్బాక నియోజకవర్గ అధ్యక్షుడు సిద్ధిరాములు, ప్రధాన కార్యదర్శి పల్లె చిన్ని కృష్ణగౌడ్, యూనియన్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులను వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయాలి: ఈదురు వెంకన్న



**హుస్నాబాద్, జూన్ 9 (తెలంగాణ వాణి ఆర్.సి):**
ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న డిమాండ్ చేశారు.మంగళవారం హుస్నాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికుల్లో నెలకొన్న విలీన ప్రక్రియ, యూనియన్ ఎన్నికల అంశాలపై ఉన్న అనిశ్చితికి ప్రభుత్వం తక్షణమే తెరదించాలని కోరారు. ఎన్నికల హామీ మేరకు ఆర్టీసీ ఉద్యోగుల విలీనంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్, కొహెడ మండల కార్యదర్శి వెల్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా మారిన ఆర్వో ప్లాంట్‌కు మరమ్మత్తులు

**త్వరలో గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు**
**పెద్దపల్లి, జూన్ 9 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
: పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టిటిఎస్ అంతర్గాం గ్రామంలో గత కొన్నేళ్లుగా నిరుపయోగంగా ఉన్న ఆర్వో వాటర్ ప్లాంట్‌ను పునరుద్ధరించేందుకు గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్ చర్యలు చేపట్టారు.సోమవారం ప్లాంట్ వద్ద మరమ్మత్తు పనులను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ప్లాంట్‌ను తిరిగి వినియోగంలోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. చాలా కాలంగా పనిచేయకుండా ఉన్న ప్లాంట్‌కు అవసరమైన మరమ్మత్తులు చేపట్టి, శుభ్రపరిచే పనులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.మరో రెండు నుంచి మూడు రోజుల్లో పనులు



పూర్తిచేసి ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి తీసుకువస్తామని సర్పంచ్ వెల్లడించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ గ్రామంలో మౌలిక సదుపాయాల



మెరుగుదలకు కృషి కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం.. జూన్ 20న 500 మందికి సత్కారం



**పటాన్‌చెరు, జూన్ 9 (తెలంగాణ వాణి):**
విద్యార్థుల్లో పోటీ తత్వం, ఉన్నత లక్ష్యాల సాధనకు ప్రోత్సాహం కల్పించేందుకు పటాన్‌చెరు నియోజకవర్గంలోని పదో తరగతి ప్రతిభావంతులను ఈ నెల 20న ఘనంగా సత్కరించనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సుమారు 500 మంది విద్యార్థులకు సైకిళ్లు, ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. మంగళవారం పటాన్‌చెరు క్యాంపు కార్యాలయంలో విద్యా శాఖ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు మానసిక ధైర్యం కల్పించేందుకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా మరింత మందికి స్ఫూర్తినివ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి పాఠశాల నుంచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులను ఎంపిక చేసి సత్కరించనున్నట్లు తెలిపారు. జూన్ 20న ఉదయం 10 గంటలకు పటాన్‌చెరు మైత్రి మైదానంలో జరిగే కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ ఉద్యోగులను వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయాలి: ఈదురు వెంకన్న

**హుస్నాబాద్, జూన్ 9 (తెలంగాణ వాణి ఆర్.సి):**
ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న డిమాండ్ చేశారు.మంగళవారం హుస్నాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికుల్లో నెలకొన్న విలీన ప్రక్రియ, యూనియన్ ఎన్నికల అంశాలపై ఉన్న అనిశ్చితికి ప్రభుత్వం తక్షణమే తెరదించాలని కోరారు. ఎన్నికల హామీ మేరకు ఆర్టీసీ ఉద్యోగుల విలీనంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్, కొహెడ మండల కార్యదర్శి వెల్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆకస్మిక తనిఖీ



**ఆదిలాబాద్, జూన్ : 09 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
ప్రభుత్వ ప్రాధాన్యత నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. స్థానిక పంచాయతీరాజ్ శాఖ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ముమ్మర తనిఖీలు నిర్వహించారు. కార్యాలయంలోని అన్ని విభాగాల గదులను, రికార్డులను పరిశీలించారు. అనంతరం క్వాలిటీ కంట్రోల్ రూమ్‌ను సందర్శించి పనుల నాణ్యత పర్యవేక్షణ తీరును అడిగి తెలుసుకున్నారు. కంప్యూటర్ విభాగంలో సుమారు అరగంటకు పైగా సమయం గడిపి, ఉపాధి హామీ (నరేగా) సాఫ్ట్‌వేర్‌ను పరిశీలించి, పనుల ఆన్‌లైన్ ప్రాసెస్, నిధుల చెల్లింపుల రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ, విలేజ్ ఆర్గనైజేషన్ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ భవనాలతో పాటు పాఠశాలల్లో చేపట్టిన కిచెన్ షెడ్లు, మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ ఈఈ శివరాం, సిబ్బందితో కలిసి కలెక్టర్ కు పూల మొక్కను అందజేశారు.అనంతరం కార్యాలయ ఆవరణలో పలువురు సర్పంచులు, స్థానిక ప్రజలు కలిసి ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్ సమస్యలు, గ్రామ పంచాయతీల నిధుల విడుదలపై వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఈఈ రమేష్ పవార్, క్వాలిటీ కంట్రోల్ డిఈఈ సలావుద్దీన్, సూపరింటెండెంట్ శ్రీరామ్, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి ఆర్‌ఓబి పై కాంట్రాక్టర్ వ్యాఖ్యలు అర్థరహితం: వొడ్నాల శ్రీనివాస్

**రామకృష్ణాపూర్, జూన్ 09 (తెలంగాణ వాణి):**
రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఆర్థిక ఒత్తిడికి కాంగ్రెస్ ప్రభుత్వం కాదు, గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ ఆర్థిక విధానాలే కారణమని క్యాతనపల్లి మున్సిపాలిటీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, క్యాతనపల్లి రైల్వే ఓవర్‌బ్రిడ్జి (ఆర్‌ఓబి) బిల్లుల అంశంపై కాంట్రాక్టర్ చేసిన వ్యాఖ్యలు ఏకపక్షంగా ఉన్నాయని విమర్శించారు.2018లో టెండర్ పిలిచిన ఈ ప్రాజెక్టు 2021లో పూర్తికావాల్సి ఉండగా, బీఆర్ఎస్ హయాంలో ఆలస్యమైందని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా గడ్డం వివేక్ వెంకటస్వామి ఎన్నికైన తర్వాత భూసేకరణ, పెండింగ్ సమస్యల పరిష్కారంతో పనులు వేగవంతమై పూర్తయ్యాయని తెలిపారు.బిల్లుల చెల్లింపుల కోసం మంత్రి వివేక్ వెంకటస్వామి ఫైనాన్స్ శాఖకు కన్సెంట్ లెటర్ ఇచ్చారని,



కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని భారీ అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించిన ఆయన, ప్రజలు ప్రచారాన్ని కాకుండా పనితీరును గమనిస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇస్రో సందర్శనకు ఖని విద్యార్థి రిశ్విక్ ఎంపిక

**నేషనల్ టాపర్స్ అవార్డు కార్యక్రమంలో పాల్గొనే అవకాశం**
**పెద్దపల్లి, జూన్ 9 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**



గోదావరిఖనికి చెందిన విద్యార్థి రాకం రిశ్విక్ బెంగళూరులోని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సందర్శనకు ఎంపికయ్యాడు. ఈ నెల 12న నిర్వహించే నేషనల్ టాపర్స్ అవార్డు కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు ఇస్రో ప్రముఖులను కలిసే అవకాశం దక్కింది. అంతర్జాతీయ సంస్థ ఇస్కాన్ నిర్వహించిన 'భగవద్గీత వాల్యూ ఎడ్యుకేషన్ కాంటెస్ట్'లో రిశ్విక్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించాడు. అనంతరం నిర్వహించిన ఇంటర్వ్యూలోనూ ప్రతిభ చాటడంతో జిల్లా స్థాయి టాపర్లలో చోటు దక్కించుకున్నాడు. గోదావరిఖని తిలక్‌నగర్‌కు చెందిన రాకం కిరణ్-శ్వేత దంపతుల కుమారుడు రిశ్విక్ ప్రస్తుతం స్థానిక కృష్ణవేణి స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. అతని ప్రతిభను గుర్తించిన ఇస్కాన్ ప్రతినిధులు సైకిల్, ప్రశంసాపత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా బెంగళూరులో జరిగే నేషనల్ టాపర్స్ అవార్డు కార్యక్రమానికి ఆహ్వా నించడంతో పాటు ఇస్రో సందర్శన, శాస్త్రవేత్తలతో ముఖా ముఖి, రాకెట్ లాంచింగ్ డెమో వీక్షించే అవకాశాన్ని కల్పిం చారు. రిశ్విక్ సాధించిన విజయంపై పాఠశాల డైరెక్టర్ శ్రీని వాస్ రెడ్డి, కరస్పాండెంట్ మంజులా శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## అక్రమ మట్టి తరలింపును అడ్డుకున్న రెవెన్యూ అధికారిపై దౌర్జన్యం



**కారేపల్లి, జూన్ 9 (తెలంగాణ వాణి):**
కారేపల్లి మండలం కొత్తతండా సమీపంలో అక్రమ మట్టి తరలింపును అడ్డుకునేందుకు వెళ్లిన రెవెన్యూ అధికారులపై దౌర్జన్యానికి పాల్పడిన ఘటన మంగళవారం ఉద్రిక్తతకు దారితీసింది. స్థానికుల సమాచారంతో తహసీల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఐ ఆలీ అక్బర్, రెవెన్యూ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని అనుమతులు లేకుండా జరుగుతున్న మట్టి తరలింపును అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా కొందరు వ్యక్తులు అధికారులతో వాగ్వాదానికి దిగడంతో పాటు ఆర్ఐ వాహనం తాళాలు లాక్కొని విధులకు ఆటంకం కలిగించినట్లు సమాచారం. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఆర్ఐ తహసీల్దార్‌కు సమాచారం ఇవ్వగా, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అనంతరం వాహన తాళాలు తిరిగి అప్పగించినట్లు తెలిసింది. విధుల నిర్వహణలో అడ్డంకులు సృష్టించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆర్ఐ ఆలీ అక్బర్ తెలిపారు. ప్రభుత్వ అధికారులపై దౌర్జన్యం ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.



## హుస్నాబాద్‌లో ఫర్టిలైజర్ దుకాణాల ఆకస్మిక తనిఖీలు



**హుస్నాబాద్, జూన్ 9 (తెలంగాణ వాణి ఆర్.సి)**
హుస్నాబాద్ మండలంలోని పలు ఎరువులు, విత్తనాల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి వేల్పుల పూజ, ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్లకు పలు సూచనలు జారీ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉంచాలని, నకిలీ విత్తనాల విక్రయం లేదా అధిక ధరలకు విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, దుకాణాల్లో స్టాక్ బోర్డులను స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ నిబంధనలను ఉల్లంఘించే డీలర్లపై చట్టపరమైన చర్యలతో పాటు లైసెన్సులు రద్దు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

## నవాబ్‌పేట్‌లో సీసీ రోడ్ల ప్రారంభం

**నవాబ్‌పేట్,జూన్ 9 (తెలంగాణ వాణి)**
వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట్ మండల కేంద్రంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను మాజీ ఎమ్మెల్యే శ్రీ కె.ఎస్. రత్నం,సర్పంచ్ నరసింహ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి కలిసి ప్రారంభించారు. చేవెళ్ల ఎంపీ శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు ఈ మండలానికి మొత్తం రూ. 1.30 కోట్ల నిధులు మంజూరు చేయగా, అందులో భాగంగా నవాబ్‌పేట్ గ్రామానికి కేటాయించిన రూ. 10 లక్షల రోడ్డు పనులను పూర్తి చేసి ఈరోజు ప్రారంభించారు.గ్రామానికి నిధులు కేటాయించినందుకు గాను గ్రామస్తులు, మండల నాయకులు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ శ్రీశైలం, మండల అధ్యక్షులు చంద్రకాంత్,గాలయ్య, మహేందర్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమగ్ర ఓటరు సవరణపై అధికారులకు అదనపు కలెక్టర్ దిశానిర్దేశం



**మంచిర్యాల,జూన్ 09 (తెలంగాణ వాణి):**
జూన్ 25వ తేదీ నుంచి చేపట్టనున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్, భీమారం, జైపూర్ మండల తహసిల్దార్ కార్యాలయాలను బి సెక్షన్ సూపరింటెండెంట్ మధుసూదన్ తో కలిసి సందర్శించి సిబ్బందితో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం, సాదా బైనామా దరఖాస్తులు, భూభారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కరణ సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 3వ విడత సర్ లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జూన్ 25వ తేదీ నుంచి నిర్వహించనున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాటులకు తావు లేకుండా సక్రమంగా నిర్వహించాలని, బూతు స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని, సూపర్వైజర్లు, ఏఈఆర్వోలు పనుల పురోగతిని పరిశీలించాలని తెలిపారు. ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి పోర్టల్ ను అందుబాటులోని తీసుకువచ్చి ప్రజల యొక్క ప్రతి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని, ఈ క్రమంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కరణ వేగవంతం చేయాలని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేసి క్షుణ్ణంగా పరిశీలించి ఆమోదించాలని తెలిపారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, కార్యాలయానికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, సర్టిఫికెట్లను నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు.

## బిర్సా ముండా వర్ధంతి సందర్భంగా మంత్రి సీతక్కతో కలిసి నివాళులర్పించిన ఆత్రం సుగుణక్క



**ఆసిఫాబాద్ : జులై 09 (తెలంగాణ వాణి )**
ఆసిఫాబాద్ : గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు, స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజాభవన్‌లో ఆయన చిత్రపటానికి రాష్ట్ర మంత్రి సీతక్కతో కలిసి కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆత్రం సుగుణక్క నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిర్సా ముండా గిరిజనుల హక్కుల సాధన కోసం చేసిన త్యాగాలు, పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. గిరిజన సమాజ అభ్యున్నతికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు నేటి తరాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం బిర్సా ముండా చూపిన మార్గంలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆయన పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో పాశం యాదగిరి, మార్లవాయి సర్పంచ్ కనక ప్రతిభ, ఇందిరా ఫెల్లోషిప్ జిల్లా కోఆర్డినేటర్ కోవ ఇందిర,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**చౌటుప్పల్, జూన్ 9 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్, నారాయణపూర్ మండల భవన నిర్మాణ కార్మికులు మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ హైవేపై భారీ ఎత్తున నిరసన ర్యాలీ చేశారు. ఈ ర్యాలీకు వివిధ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్స్ ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి భవన నిర్మాణ కార్మికులకు 55 సంవత్సరాలు నిండిన వారికి రూ.5 వేల పెన్షన్ చెల్లించాలని, ప్రతి కార్మికులకి ఈఎస్ఐ కార్డు సదుపాయం కల్పించాలి. ప్రతి కార్మికుడు ప్రమాదవశాత్తు మరణించినచో రూ.20 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఒకవేళ అంగవైకల్యం, సహజ మరణం సంభవించినట్లయితే రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియో చెల్లించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లామౌని రాములు, నరసింహ , సుక్క యాదయ్య ,ఎర్నం శ్రీనివాస్, నెలికంటి నరసింహ, కలకుంట్ల శివకుమార్, వెంకటయ్య, సీమ కండ్ల శ్రీరాములు, మడారి మార్క్, సదానందం, నరసింహ, శ్రీను ,జువ్వి యాదయ్య ,లింగస్వామి,రేఖ మల్లయ్య, ఉబ్బు యాదయ్య, జాజుల బిక్షపతి, గజ్జల రాజు, ఊదరి రామచంద్రం ,బందేలా ఈశ్వర్, బాదరాజు లక్ష్మయ్య ,గోరిగే సోములు, ఆదిమూలం నందీశ్వర్, కొంగరి మారయ్య, జంగయ్య, పులమోని శంకర్, దుర్గం గాలయ్య ,సిరిపంగి దశరథ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- అశ్వారావుపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**భద్రాద్రి బ్యూరో, జూన్ 09 (తెలంగాణ వాణి)**
రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార- పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, అశ్వారావు పేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్‌లతో కలిసి అశ్వారావుపేట నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దమ్మపేట మండలంలోని కట్కూరు, వీరభద్రు నిగుంపు, పట్వారిగూడెం, మద్దులగూడెం గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించారు. పట్వారిగూడెం గ్రామంలో రాజుపల్లి గ్రామానికి చెందిన 38 మంది డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. అనంతరం రూ.2.22 కోట్ల వ్యయంతో పట్వారిగూడెం ఆర్ అండ్ బీ రోడ్డు నుండి పాకలగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, రూ.1.93 కోట్లతో మొద్దులగూడెం ఆర్ అండ్ బి రోడ్డు నుండి రెడ్డాలపాడు వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అశ్వారావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా కొమరం భీమ్ అర్బన్ ఎకో పార్క్ నిర్మాణ పనులకు, రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సభలో మామిళ్లవారిగూడెం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. కేవలం తొమ్మిది నెలల్లోనే 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల వ్యయంతో రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేసినట్లు తెలిపారు . అశ్వారావుపేట నియోజకవర్గానికి ప్రత్యేకంగా 4,500 ఇందిరమ్మ



ఇళ్లను మంజూరు చేసి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. కుల, మత, పార్టీ భేదాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామని, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ప్రతి అర్హుడికి ఇల్లు అందే వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.
రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలను ఆపకుండా కొనసాగిస్తున్నామని మంత్రి అన్నారు . రాష్ట్రవ్యాప్తంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం చేపట్టామని, 99 పాఠశాలల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. కొమరం భీమ్ అర్బన్ ఎకో పార్క్ అభివృద్ధికి రూ.3 కోట్లు మంజూరు చేశామని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా కేటాయిస్తామని చెప్పారు. మారుమూల గిరిజన ప్రాంతాలైన పూసుకుంటలో , కొండ రెడ్లు, గుత్తి కోయలు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు నిర్వహించడం ద్వారా పేదల సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. అశ్వారావుపేటలో 100 పడకల ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల, ఏటీ సి కళాశాలలను మంజూరు చేసినట్లు తెలిపారు. పట్టణంలో స్థల సమస్య ఉన్నప్పటికీ ఐదు ఎకరాల్లో గ్రౌండ్ ప్లస్ త్రీ విధానంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి స్థలం లేని పేదలకు అందజేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసి పేదలకు అందించడం జరిగిందన్నారు.
ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు గ్రామీణ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించనున్నాయని తెలిపారు. అత్యాధునిక తరగతి గదులు, హాస్టళ్లు, క్రీడా ప్రాంగణాలు, లైబ్రరీలు, ఇతర సౌకర్యాలతో ఈ పాఠశాలలు నిర్మించబడుతున్నాయని చెప్పారు. ఈ పాఠశాలలు అందుబాటులోకి వస్తే ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు.
అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాటకు మడమ తిప్పకుండ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. 129 ఎకరాల్లో కొమరం భీమ్ అర్బన్ ఎకో పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రభుత్వం చొరవ తో 911 సర్వే నంబర్ పరిధిలో సర్వే పూర్తి అయిందని , 152 సర్వే నంబర్ పరిధిలో జాయింట్ సర్వే నిర్వహించాలని మంత్రిని కోరారు . దొంతికుంట చెరువు ఆధునికీకరణకు రూ.5.70 కోట్లతో పనులు చేపడుతున్నామని, పూసుకుంట వంటి గిరిజన ప్రాంతాల్లో 100 శాతం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు .
జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను అత్యాధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్నామని తెలిపారు. విశాలమైన తరగతి గదులు, ఆధునిక ప్రయోగశాలలు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు, క్రీడా ప్రాంగణాలు, హాస్టల్ వసతులు, కిచెన్, డైనింగ్ హాల్, లైబ్రరీ వంటి అన్ని సౌకర్యాలతో పాఠశాల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా అన్ని శాఖల సమన్వయంతో నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తామని తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక విద్యాసంస్థ అశ్వారావు పేట నియోజకవర్గ విద్యారంగ అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, అశ్వారావుపేట మునిసిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, ఆత్మ కమిటీ చైర్మన్, ప్రజాప్రతినిధులు, నిర్మాణ శాఖ పి డి సావేరామ్, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








## మెగా జాబ్ మేళా ను ప్రారంభించిన హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్.

**హుస్నాబాద్ జూన్ 09 (తెలంగాణ వాణి ఆర్ సి)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నాంపల్లి లోని రెడ్ రోజ్ గార్డెన్ లో మైనారిటీ సంక్షేమ శాఖ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ప్రారంభించిన హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మైనార్టీ గురుకుల వైస్ చైర్మన్ ఫహీముద్దీన్ ఖురేషీ, మైనార్టీ వెల్ఫేర్ సెక్రటరీ బి. షఫీఉల్లా ,ఉర్దూ అకాడమి చైర్మన్ తాహిర్ బిన్ హందాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్ మేళా ఒక చారిత్రాత్మక కార్యక్రమమని, మైనార్టీ సంక్షేమ శాఖ లో ఈ తరహా జాబ్ మేళా నిర్వహించడం ఇదే మొదటి సారని,రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి మరిన్ని ఉద్యోగ మేళాలు నిర్వహించ బడాలని, ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణలోని మైనారిటీ



సోదర సోదరీమణులకు సరైన ఉపాధి అవకాశాలు లభించి, వారి జీవితాలు సంతోషంగా, ఆర్థికంగా స్థిరంగా ఉండాలని కోరుకుంటున్నానని, మైనారిటీ యువతకుఉపాధి కల్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు వెలుగు నింపే దిశగా ఇది ఒక మంచి ప్రారంభం అని,మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, మైనారిటీ సంక్షేమ శాఖ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన అందరి సహకారంతో ఈ ప్రయత్నం భవిష్యత్తులో మరింత విస్తరించాలని ఆశిస్తున్నానని అన్నారు. హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో కాకుండా పెద్ద ఎత్తున ఇతరప్రాంతాల్లో ఉద్యోగమేళాలనునిర్వహించి మరింత మంది యువత కు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని,ఉద్యోగాల కు ఎంపికైన అభ్యర్థులందరి కీ హృదయ పూర్వక అభినందనలు తెలియ జేశారు.ఎంపిక కాలేని వారు నిరుత్సాహ పడకుండా మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని,రాబోయే రోజుల్లో నిర్వహించే ఉద్యోగ మేళాల్లో కూడా మీకు మంచి అవకాశాలు లభిస్తాయని ఆశిస్తున్నాను. తెలంగాణలో ని నిరుద్యోగ మైనారిటీ యువతకు ఇలాంటి మరిన్ని ఉద్యోగ మేళాలునిర్వహించి, వారికి తమప్రతిభనునిరూపించుకునే అవకాశాలు కల్పించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధి కోసం ఎదురుచూస్తున్న అనేక మంది యువతకు ఈ కార్యక్రమం ఒక ఆశాకిరణం గా మారాలని, వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మైనారిటీ సంక్షేమ శాఖకు, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు, సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## మాజీ మంత్రివి విరాధారమైన ఆరోపణలు



**ధర్మారం: జూన్ 09 (తెలంగాణ వాణి )**
మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన నిరాధారమైన వాక్యాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మారం మండలంలో ఎవరు ఏం చేస్తున్నారో ఇక్కడి ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. సామాన్యులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ఇసుకను తరలిస్తే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ రాద్ధాంతం చేయడం తగదని హితువు పలికారు. స్థానిక అవసరాలకు ఇసుక తీసుకువెళ్లే ట్రాక్టర్ యజమానులతో పాటు ఇసుక కావలసిన నిరుపేదలను ఇబ్బంది పెట్టే విధంగా వారి చర్యలు ఉన్నాయన్నారు. ఇసుక విషయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై చేస్తున్న అవినీతి ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ నిరాధార ఆరోపణలు చేస్తున్న మీరు అవినీతిని నిరూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రుప్లానాయక్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కాడే సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ కొడారి హనుమయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు సంఘ రంజిత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు, సీనియర్ నాయకులు ప్రతిప్ రెడ్డి, ధర్మపురి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అసోద అజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సోగాల తిరుపతి, ఉపాధ్యక్షుడు బుట్టి సాగర్, సర్పంచులు ఇరుగురాల మహేష్, చేపూరి లచ్చయ్య, వాగ్యా నాయక్, మాజీ సర్పంచ్ గంధం మల్లయ్య, ఏఎంసి డైరెక్టర్లు కాంపెల్లి రాజేశం, అలువాల రాజేశం, నాయకులు ఓరెమ్ చిరంజీవి, దూడ తిరుపతి, కూసి తిరుపతి,రాజన్న, దేవి శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జర్మన్ భాషా శిక్షణతో విదేశీ ఉపాధికి బాట

**జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ**

**మంచిర్యాల, జూన్ 09 (తెలంగాణ వాణి):**
విదేశీ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు జర్మన్ భాషా శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్, ఉపాధి శిక్షణ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమాన్ని ఈ నెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు మందమర్రి మండల కేంద్రంలోని ఇల్లందుక్లబ్‌లో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద ప్రారంభించనున్నారని తెలిపారు. జర్మనీతో పాటు ఇతర యూరోపియన్ దేశాల్లో ఉద్యోగ అవకాశాలను పొందేందుకు అవసరమైన భాషా నైపుణ్యాలను అభ్యర్థులకు అందించడమే ఈ శిక్షణ లక్ష్యమని పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా జర్మన్ భాషలో ప్రాథమిక, మధ్యస్థాయి పరిజ్ఞానంతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ మార్కెట్‌కు అవసరమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలను కూడా అందిస్తారని తెలిపారు. విదేశాల్లో ఉద్యోగాలు పొందాలనే ఆసక్తి ఉన్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని రవికృష్ణ సూచించారు.



## శకల్ల ప్రభుత్వ పాఠశాలల్లో వన మహోత్సవ కార్యక్రమం

**జగిత్యాల/ బుగ్గారం :9 జూన్ (తెలంగాణ వాణి విలేకరి)**
జగిత్యాల జిల్లా బుగ్గార మండలం శ కల్ల గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల శకల్ల లో సామూహికంగా మొక్కలను నాటడం జరిగింది . గ్రామ సర్పంచ్ పర్స రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం మంచి ఆలోచనతో పాఠశాలల్లో చెట్లను పెంచడం వల్ల విద్యార్థులకు సంపూర్ణంగా ఆక్సిజన్ లభిస్తుందని ఇది విద్యార్థులలో శారీరక మానసిక ఎదుగుదలకు తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు.ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకముల వసతులను ప్రభుత్వం కల్పిస్తున్నదని మరియు ఉన్నత విద్యను అభ్యసించిన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా మంచి విద్యాబోధన జరుగుతుంది.కావున ప్రజలు ప్రైవేట్ పాఠశాలల పై ఉన్న మోజు మరియు ఆర్థిక భారము తో కూడినటువంటి చదువులకు స్వస్తి చెప్పి ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించి వారి బంగారు జీవితానికి బాటలు వేసుకోవాల్సిందిగా ప్రజలను కోరినారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్స రమేష్ ప్రధానోపాధ్యాయులు దండె రాజశేఖర్, సంపత్ ఉపాధ్యాయులు రఘుపతి ప్రభాకర్ ఉమాదేవి వార్డు సభ్యులు నంది అంజలిబి తిరుపతి గాలిపెల్లి వెంకన్న, సుధీర్ సింగ్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.





## మున్సిపల్ పాలకవర్గం, అధికారులు ఆధ్వర్యంలో డంపు యార్డు పరిశీలన.

**హుస్నాబాద్, జూన్ 09(తెలంగాణ వాణి ఆర్ సి)**

ప్రజ పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో పలు పారిశుధ్య, భద్రతా కార్యక్రమాలునిర్వహించారరు. ఈ సందర్భంగా పురపాలక సంఘ  పాలక వర్గం, కమిషనర్ కలిసి పట్టణంలోని పొడి చెత్త సేకరణ కేంద్రం, కంపోస్ట్ యార్డు, డంపు యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగాతీర్చిదిద్దడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి పురపాలక సంఘం వాహనాలకు అందించాలని ప్రజలకు సూచించారు. తడి చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీ, పొడి చెత్తను రీసైక్లింగ్ చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని వివరించారు. చెత్తను కలిపి ఇవ్వడం వల్ల వ్యర్థాల నిర్వహణలో ఇబ్బందులు తలెత్తి పర్యావరణ కాలుష్యం పెరిగే ప్రమాదం ఉందన్నారు.అనంతరం అధికారులు, ప్రజా ప్రతి నిధులు డంపు యార్డులో జరుగుతున్న వ్యర్థాల నిర్వహణ విధానాన్ని పరిశీలించి పారిశుధ్య సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. పట్టణంలో స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, సమర్థవంతమైన ఘన వ్యర్థాల నిర్వహణకు పురపాలక సంఘం కట్టుబడి ఉందని తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ ఎలక్ట్రీషియన్ సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల  (పి పి ఈ) కిట్లను చైర్‌పర్సన్ పంపిణీ చేశారు. విద్యుత్ పనులు నిర్వహించే సిబ్బంది భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఈ కిట్లను అందజేశారు.

ఈ కార్యక్రమాల్లో కమిషనర్ టి.మల్లికార్జున్, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు చెన్నబోయిన అనూష, బూరుగు లత, కోండ రజిత,పిల్లి తిరుపతి, బొలిశెట్టి రాజు, సావుల మంజుల,పూదరివరప్రసాద్,కేశవేని రమేష్, గాదెపాక రవీందర్, బత్తుల స్వరూప, గోపగోని శోభన్ బాబు, కో-ఆప్షన్ సభ్యుడు ఎం.డి హసన్‌తో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ పట్టణ శివారులో గంజాయి విక్రయాలు



**హుజూర్ నగర్ జూన్ 9 తెలంగాణ వాణి**

రాను రాను కొంతమంది యువత మత్తుకు బానిసై కన్న తల్లిదండ్రులకు సమాజానికి చీడపురుగుల తయారవుతున్నారు చట్ట విరుద్ధమైన పనులు చేస్తూ కటకటాల పాలవుతున్నారు అమూల్యమైన జీవితాన్ని ఆగం చేసుకుంటున్నారు హుజూర్ నగర్ పట్టణ శివారులో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ముఠాపై పోలీసులు దాడి నిర్వహించి ఆరుగురిని అరెస్టు చేశారు. ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో నిందితుల వద్ద సుమారు 1.5 కిలోల గంజాయి ఒక స్కూటీ. 4 మొబైల్ ఫోన్లో స్వాధీనం చేసుకున్నారు ప్రధాన నిందితుడు కొప్పుల .శ్రీకాంత్ ఆంధ్రప్రదేశ్ లోని అరకు ప్రాంతం నుంచి ఖమ్మం హుజూర్ నగర్ ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు వెల్లడింది నిందితులను అదుపులో తీసుకొని కేసు నమోదు చేసిన పోలీసులు కోర్టులు హాజరు పరచగా రిమాండ్ కు తరలించారు ఈ కేసుకు సంబంధించి మరో ఇద్దరు నిందితులు పరారీలో  ఉన్నట్లు గుర్తించిన పోలీసులు వారికోసం గాలింపు చర్యలు చేపట్టారు .అక్రమ కార్యకలాపాల పైన కఠిన చర్యలు తప్పవని.  పోలీసులు తెలిపారు

## డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇళ్ల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు



**కరీంనగర్:జూన్ 09 (తెలంగాణ వాణి)**

డబుల్ బెడ్ రూమ్,ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు ఎదుట మంగళవారం హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు.ఏవైనా సమస్యలు ఉంటే ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు హెల్ప్ డెస్క్‌లో  సంప్రదించాలని ప్రజలకు సూచించారు.కలెక్టరేట్ ఏవో సుధాకర్ గృహ నిర్మాణశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ సీఐ కార్యాలయంలో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

: నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ దేవరకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) కార్యాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు కీలక రికార్డులను ఆయన సవివరంగా పరిశీలించారు. ముఖ్యంగా గ్రేవ్ కేసులు, పెండింగ్ దర్యాప్తు ఫైళ్లను నిశితంగా తనిఖీ చేశారు. హత్యలు, దోపిడీలు, మహిళలు, చిన్నారుల పై జరుగుతున్న నేరాల కేసుల పురోగతి పై ఎస్పీ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న కేసులను వెంటనే ఛేదించి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేసులోనూ పటిష్టమైన సాక్ష్యాధారాలను సేకరించి, నిందితులకు ఖచ్చితంగా శిక్షలు పడేలా దర్యాప్తు సాగించాలని స్పష్టం చేశారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల కేసుల దర్యాప్తును మరింత వేగవంతం చేయాలని అధికారులకు ఎస్పీ దిశానిర్దేశం చేశారు.

# బడిబాటలో 20శాతం అదనపు నమోదు సాధించాలి: జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా జూన్ 9 (తెలంగాణ వాణి జిల్లా బ్యూరో )**



జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం వెబెక్స్ ద్వారా  సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యా ప్రమాణాల మెరుగుదల, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై అధికారులకు పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట' కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి పాఠశాలలో ఈ ఏడాది విద్యార్థుల నమోదును కనీసం 20 శాతం పెంచాలని లక్ష్యంగా నిర్దేశించారు. గతంలో జీరో ఎన్రోల్మెంట్ విద్యార్థులు లేని కారణంగా మూతపడిన పాఠశాలలను గుర్తించి, ఈ విద్యా సంవత్సరం నుండి వాటిని పునఃప్రారంభించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాకు కొత్తగా మంజూరైన 91 పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో ఇన్స్ట్రక్టర్లను, ఆయాలను త్వరితగతిన నియమించాలన్నారు. విస్తృత ప్రచారం నిర్వహించి ఈ కేంద్రాలలో చిన్నారులను పెద్ద సంఖ్యలో చేర్పించడంతో పాటు, అవసరమైన మౌలిక వసతులను సమకూర్చాలని స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరిగా గ్యాస్ కనెక్షన్లు, మరుగుదొడ్ల సౌకర్యం ఉండాలన్నారు. ముఖ్యంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ర్యాంపులు, వెస్ట్రన్ టాయిలెట్లను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాఠశాలలకు ఇప్పటికే మంజూరైన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్లు, కంప్యూటర్లు నిరంతరం పనిచేసే స్థితిలో ఉండేలా చూసుకోవాలని, ఇంటర్నెట్ సౌకర్యం లేని పాఠశాలల వివరాలతో తక్షణమే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులను మెరుగుపరిచి, డిజిటల్ బోధన ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే  ప్రాధాన్యత అని అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి బడిబాటను విజయవంతం చేయాలని కోరారు. ఈ వెబెక్స్ సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు హరికృష్ణ, సూర్యనారాయణ, రేణుక దేవి, పూలన్, వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కౌలు రైతు ఆత్మహత్య



- కౌలు పొలం వద్దే ఆత్మహత్య.
- పంట దిగుబడి తగ్గిందని, పెట్టుబడి అప్పులు తీర్చేది ఎలా...? అని బెంగతో...

**జగిత్యాల/బుగ్గారం:జూన్ 09 (తెలంగాణ వాణి)**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన మానాల పెద్ద దుబ్బయ్య (60) అనే కౌలు రైతు (దళిత రైతు) ఆత్మహత్య చేసుకొని బలవన్మరణం చెందారు. కుటుంబ సభ్యులు,బుగ్గారం ఎస్సై జి.సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మానాల పెద్ద దుబ్బయ్య ( 60 ) అనే దళిత రైతు వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవిస్తుంటా రు.బుగ్గారం గ్రామానికి చెంది న పలువురు రైతుల భూము లను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తుంటారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాక,పంట దిగుబడి తగ్గి పోయి అప్పుల పాలయ్యాడు.అప్పుల బాధలతో సతమతం అవు తున్న ఆయన ఈ ఏడాది వరి పంట దిగుబడి చాలా తక్కు వగా వచ్చిందని,పంట పెట్టు బడి బాకీలు,భూ యజమా నులకు కౌలు డబ్బులు ముట్టే పరిస్థితి లేదని బెంగ పెట్టుకు న్నారు.గత నాలుగైదు రోజులుగా తీవ్ర మనస్థాపంతో నీరసంగా ఉంటున్నట్లు గ్రామస్తులు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం జగిత్యాలకు పోయి వస్తానని ఇంట్లో వాళ్లకు చెప్పి ఇంటి నుండి బయలు దేరి రాత్రి వరకు ఇంటికి తిరిగి రాలేదు. సోమవారం రాత్రి అతని ఆచూకీ కోసం కుటుంబీకులు వెతికినా ఫలితం లేకుండా పోయింది.మంగళవారం ఉదయం బుగ్గారం శివారు, చందయ్యపల్లి రోడ్డులో అతను కౌలుకు చేసిన పంట పొలాల సమీపంలోనే విగత జీవిగా శవమై కనిపించాడు. వెంటనే బుగ్గారం పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై జి.సతీష్ ఆ స్థలానికి చేరుకొని శవాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.కుటుంబ సభ్యులను,బంధువులను, గ్రామస్తులను విచారించారు. మృతుడి కుమారుడు మానాల లక్ష్మి నారాయణ పిర్యాదు మేరకు వ్యవసాయం ద్వారా వచ్చిన నష్టాల తో అప్పులు పేరుకు పోయా యని,మనస్థాపం చెంది ఎవరికీ చెప్పకుండా మానాల పెద్ద దుబ్బయ్య కౌలు చేసిన పొలాల వద్దకు వచ్చి విష పదార్థశీ సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు పిర్యాదు చేశారని ఎస్సై తెలిపారు. పోలీసులు శవ పంచనామ నిర్వహించారు.జగిత్యాల ఏరియా ఆసుపత్రికి పోస్టు మార్టం నిమిత్తం శవాన్ని తరలించారు.పోస్టు మార్టం అనంతరం లాంఛనాల ప్రకారం బుగ్గారంలో మానాల పెద్ద దుబ్బయ్య కు "అంతిమ యాత్ర" నిర్వహించి అంత్య క్రియలు చేశారు.కేసు నమో దు చేసుకొని దర్యాప్తు జరు పుతున్నట్లు ఎస్సై జి.సతీష్ తెలిపారు.ఆత్మహత్య చేసు కొని మృతి చెందిన రైతు మానాల పెద్ద దుబ్బయ్య కు భార్య,ఒక కుమారుడు, ముగ్గురు కూతుళ్ళు,మను మలు,మనుమరాండ్లు ఉన్నారు.

# కరీంనగర్‌లో టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు

**భారీగా కల్తీ కారంపొడి, సుగంధ ద్రవ్యాల స్వాధీనం.**

**కరీంనగర్:జూన్ 09 (తెలంగాణ వాణి)**



నగరంలోని శనివారం మార్కెట్ పరిధిలో కల్తీ కారంపొడి విక్రయిస్తు న్నారనే నమ్మదగిన సమాచా రం మేరకు కరీంనగర్ టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళ వారం మెరుపు దాడులు నిర్వహించారు.మార్కెట్లోని "గౌరిశెట్టి రమేష్"మరియు "సిద్ధంశెట్టి చక్రపాణి" కిరాణం ఎ సుగంధ ద్రవ్యాల దుకాణా ల్లో జరిపిన ఈ సోదాల్లో భారీ మొత్తంలో కల్తీ అనుమానిత నిల్వలను కనుగొన్నారు.ఈ దాడుల సమాచారాన్ని వెంటనే ఫుడ్ సేఫ్టీ అధికారు లకు చేరవేయగా,ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు అంకిత్ రెడ్డి,రోహిత్ రెడ్డిలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.టాస్క్ ఫోర్స్ బృందం వారి సమక్షంలో సుమారు 47 బస్తాల కారం పొడి (ప్రతి బస్తా బరువు 50 కిలోలు),2 బస్తాల పసుపు, మరియు 1 బస్తా ధనియాల పొడిని స్వాధీనం చేసుకుని ఫుడ్ సేఫ్టీ అధికారులకు అప్పగించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు సదరు దుకాణాల నుండి నమూనా లను సేకరించి,పరీక్షల నిమిత్తం ల్యాబొరేటరీకి పంపించారు.ఈ ల్యాబ్ పరీక్షల ఫలితాలు వచ్చే వరకు సదరు స్టాక్‌ను పూర్తిగా సీజ్ చేయడం జరిగిందని, అలాగే ఈ సుగంధ ద్రవ్యాల అమ్మకాలపై పూర్తి నిషేధం విధించినట్లు అధికారులు తెలిపారు.ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే కల్తీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటా మని ఈ సందర్భంగా పోలీసు లు హెచ్చరించారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ ఏసీపీ వాసాల సతీష్ ఎస్సైలు మామిడాల సురేందర్, శ్రీకాంత్ కానిస్టేబుల్ సాయిదీప్ లు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కరీంనగర్ సీపీ గౌస్ ఆలం

- జూన్ 15 లోగా సీసీటీఎన్ఎస్ 2.0, 'ఈ-సాక్ష్య'లో వివరాల నమోదు పూర్తి కావాలి
- నగల దుకాణాలు, బ్యాంకులు, లాడ్జీల్లో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక నిఘా.
- హుజురాబాద్ సబ్ డివిజన్ పోలీసుల పనితీరు భేష్'సీపీ అభినందన

**హుజురాబాద్:జూన్ 09 (తెలంగాణ వాణి)**





వార్షిక తనిఖీల్లో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మంగళవారం హుజురాబాద్ ఏసీపీ కార్యాలయాన్ని సంద ర్శించారు. కార్యాలయానికి విచ్చేసిన సీపీకి సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి.ఈ సంద ర్భంగా ఆయన కార్యాలయ ప్రాంగణంలో మొక్కను నాటారు.అనంతరం కార్యా లయాన్ని,పెండింగ్ కేసులు మరియు రికార్డులను క్షుణ్ణం గా తనిఖీ చేశారు.?ఈ సంద ర్భంగా సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ కీలక ఆదేశాలు మరియు వివరాలను వెల్ల డించారు:

?సాంకేతికత వినియోగం - జూన్ 15 గడువు:డీజీపీ ఆదేశాల మేరకు పోలీసింగ్‌లో సాంకేతికతను విరివిగా ఉపయోగించాలని సీపీ స్పష్టం చేశారు.ప్రివెంటివ్ పోలీసింగ్,సీసీటీఎన్ఎస్ 2.0,'ఈ-సాక్ష్య'యాప్‌లలో కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను జూన్ 15 లోగా తప్పనిసరిగా పొందుపరచాల న్నారు.పాత పెండింగ్ కేసుల వివరాలతో పాటు,కొత్తగా నమోదయ్యే కేసుల డేటాను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని, కేసుల ఆధారాల సేకరణలో ఈ-సాక్ష్య'ను సమర్థవంతంగా వినియో గించాలని ఆదేశించారు.

?భద్రతా ప్రమాణాల సమీక్ష - నోటీసుల జారీ: ?గత నెలలో కరీంనగర్ పీఎంజే నగల షోరూంలో జరిగిన దారి దోపిడీ ఘటనను దృష్టిలో ఉంచుకుని కమిషనరేట్ వ్యాప్తంగా భద్రతను కట్టు దిట్టం చేశామన్నారు.జిల్లా మరియు మండల స్థాయిల్లోని నగల దుకాణాలు,బ్యాంకు లు,లాడ్జీలు,హోటళ్లలో భద్రతా ప్రమాణాలను సమీ క్షించి,సీసీ కెమెరాల ఏర్పాటు పై స్పష్టమైన నిబంధనలు జారీ చేశామని తెలిపారు. భద్రతా లోపాలు ఉన్న యాజమాన్యాలకు ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

?నేరాల నియంత్రణ -బేసిక్ పోలీసింగ్:?వలస కార్మికుల డేటా:నేపాలీలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు,ఇతర వ్యక్తుల పూర్తి వివరాలతో కూడిన రికార్డులను కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో మైంటైన్ చేస్తున్నట్లు తెలిపారు.

?కార్డన్ అండ్ సెర్చ్:బేసిక్ పోలీసింగ్‌లో భాగంగా అను మానాస్పద ప్రాంతాలు,రైల్వే స్టేషన్లు,హోటళ్లు,లాడ్జీలలో తనిఖీలు మరియు వాహన తనిఖీలు ముమ్మరం చేశామ న్నారు.పాత నేరస్థులపై నిరం తర నిఘా ఉంచినట్లు చెప్పారు.

?మాదకద్రవ్యాలపై ఉక్కు పాదం: డ్రగ్స్ నిర్మూలనకై నార్కోటిక్స్‌లో శిక్షణ పొందిన ప్రత్యేక పోలీస్ డాగ్స్ (జాగిలాలు) సహాయంతో పాన్ షాపులు,హాస్టళ్లు,పబ్లిక్ ప్రదేశాలను తనిఖీ చేస్తున్నా మన్నారు.డ్రగ్ టెస్ట్ కిట్‌లు అందుబాటులో ఉన్నాయని, అనుమానితులకు పరీక్షలు నిర్వహించి పట్టుబడితే ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

?మహిళల రక్షణ:మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం 'షీ టీమ్స్', 'స్నేహిత' కార్యక్రమా లకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు.అలాగే నిరుప యోగంగా ఉన్న సీసీ కెమెరా లకు తక్షణమే మరమ్మతులు చేయించి పునరుద్ధరిస్తున్నట్లు పేర్కొన్నారు.

?పోలీస్ సిబ్బందికి అభినంద నలు: ?తనిఖీల్లో భాగంగా హుజురాబాద్ సబ్ డివిజన్ పోలీసుల పనితీరు,రికార్డుల నిర్వహణ పట్ల సీపీ గౌస్ ఆలం సంతోషం వ్యక్తం చేస్తూ "భేష్" అని అభినందించారు. ఈ సమీక్షలో చర్చించిన అంశాలను క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయిలో అమలు చేస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు.?ఈ వార్షిక తనిఖీ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ మాధవి,ఇన్స్పెక్టర్లు కరుణాకర్,రామకృష్ణ, వెంకట్,శ్రీనివాస్,ఎస్సైలు స్వాతి,ఆవుల తిరుపతి మరియు ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రముఖులతో కలిసి ఢిల్లీలోని జాతీయ విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ కే.జీ.బాలకృష్ణన్‌తో  సమావేశం

**--ఎంపీ రవి చంద్ర**

**న్యూ ఢిల్లీ:జూన్ 09 (తెలంగాణ వాణి ప్రతినిది)**



దళిత క్రిస్టియన్లకు షెడ్యూల్డ్ క్యాస్ట్ (ఎస్సీ) హోదా కల్పిం చాలనే ప్రధాన డిమాండ్‌పై బీఆర్ఎస్ ప్రతినిధి బృందం జాతీయ విచారణ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ కే.జీ.బాలకృష్ణన్ తో మంగళవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో సమావేశమైంది.?ఈ అంశానికి సంబంధించిన పూర్తి వివరా లతో కూడిన ఒక నివేదికను కమిషన్ ఛైర్మన్‌కు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ ఐపీఎస్ అధికారి,పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్,తెలంగాణ ఫుడ్స్ మాజీ ఛైర్మన్ మేడె రాజీవ్ సాగర్ తదితర ప్రము ఖులతో కూడిన ప్రతినిధి బృందం అందజేసింది.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### 36వ డివిజన్‌లో బోరింగ్ పనులు ప్రారంభించిన కార్పొరేటర్ పైడిపల్లి జయలక్ష్మి మనోహర్ రావు



**పాల్వంచ, జూన్ 09 (తెలంగాణ వాణి)**
కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 36వ డివిజన్ పరిధిలోని గట్టాయిగూడెం ప్రాంతంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా మంజూరైన బోరింగ్ డ్రిల్లింగ్ పనులను డివిజన్ కార్పొరేటర్ పైడిపల్లి జయలక్ష్మి మనోహర్ రావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల మౌలిక అవసరాల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గట్టాయిగూడెం ప్రజల విజ్ఞప్తి మేరకు కార్పొరేషన్ ద్వారా బోరింగ్ మంజూరు చేయించి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం వెంకట రత్నం, చంద్ర వీరయ్య, పట్టా వీరకుమార్, వీరమాచినేని నరేష్, ముల్లపాటి శ్రీకాంత్, పైడిపల్లి మహేష్, కార్పొరేషన్ సిబ్బంది జాకీర్ పాషా, త్రిదేవ్ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎఐటీయూసీ పట్ల సింగరేణి యాజమాన్యం వివక్ష చూపా

- యాజమాన్యం ఆటలు సాగనీయం
- 2025-26 ఆర్థిక సంవత్సరంలో 40 శాతం వాటా చెల్లించాలి
- ఏఐటియుసి నాయకులు



**కొత్తగూడెం సింగరేణి, జూన్ 9 (తెలంగాణ వాణి):**
సింగరేణిలో గుర్తింపు సంఘమైన ఎఐటీయూసీ పట్ల యాజమాన్యం వివక్షత ప్రదర్శించడం సరికాదని, కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య వైఖరిని వీడాలని ఎఐటీయూసీ సెంట్రల్ కౌన్సిల్ డిమాండ్ చేసింది. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించింది. సోమవారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన రూ.56 వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని, కొత్త గనులు ప్రారంభించాలని, 2025-26 ఆర్థిక సంవత్సర లాభాల్లో 40 శాతం వాటాను కార్మికులకు చెల్లించాలని కోరారు. అలాగే మెడికల్ బోర్డు నిర్వహణ, మారుపేర్లు, విజిలెన్స్ కేసుల పరిష్కారం, సొంతింటి పథకం అమలు, క్లర్క్ పోస్టులతో పాటు ఖాళీగా ఉన్న ఇతర ఉద్యోగాల భర్తీ చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 400 మంది డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వాలని, తొలగించిన కార్మికులకు మరో అవకాశం కల్పించాలని, సహజ మరణం పొందిన కార్మిక కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. దాదాపు 30 డిమాండ్ల సాధన కోసం సింగరేణి యాజమాన్యానికి సమ్మె నోటీసు అందజేసినట్లు ఎఐటీయూసీ నాయకులు తెలిపారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్.కే. షబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూద్ గణేష్, మిర్యాల రంగయ్య, సారయ్య, కందికట్ల వీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ కార్యక్రమానికి తుమ్మలకు ఆహ్వానం



**కొత్తగూడెం, జూన్ 9 (తెలంగాణ వాణి)**
ఈ నెల 12న హైదరాబాద్‌లోని చంపాపేట సరస్వతి గార్డెన్స్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఆర్యవైశ్య ప్రజాప్రతినిధుల అభినందన సభ, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకావాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు ఆహ్వానించారు. మంగళవారం మంత్రిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేసిన నాయకులు ఆయనను పట్టు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, దారా రమేష్ తో పాటు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, పులిపాటి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల విజయభాస్కర్ ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు పైడి వెంకటేశ్వరరావు , దారా మల్లికార్జున్, గొళ్ల రాధాకృష్ణమూర్తి,మాశెట్టి ప్రసాద్, చారుగుండ్ల నరసింహా మూర్తి ,నూకల శ్రీనివాస్, పాల్వాయి వెంకటేశ్వర రావు,గుండు ఉమా ,గంగిశెట్టి జగదీష్ ,చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## చింతలమానేపల్లిలో ఉద్రిక్తత

ఆసిఫాబాద్ : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలో ఫారెస్ట్ అధికారులు, పోడు రైతుల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మంగళవారం కర్జెల్లి బీట్ పరిధిలో మొక్కలు నాటేందుకు వెళ్లిన అటవీశాఖ అధికారులను పోడు రైతులు అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో రైతులు, అటవీశాఖ అధికారుల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటుచేసుకోవడంతో కొంతసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో మరికొందరు రైతులు అటవీశాఖ వాహనాలకు అడ్డంగా పడుకుని నిరసన వ్యక్తం చేశారు. దీంతో పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి అధికారులు స్థానిక పోలీసుల సహకారంతో రైతులను అదుపులోకి తీసుకుని కాగజ్‌నగర్ ఫారెస్ట్ డివిజన్ కార్యాలయానికి తరలించారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలి

**కొత్తగూడెం, జూన్ 9 (తెలంగాణ వాణి):**
సింగరేణిలోని అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని ఏఐటీయూసీ అనుబంధ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ ఎస్.డి. అక్బర్ అలీ డిమాండ్ చేశారు.మంగళవారం సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట నిర్వహించిన కాంట్రాక్ట్ కార్మికుల గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం అమలవుతున్న వేతనాలు పెరుగుతున్న జీవన వ్యయాలకు అనుగుణంగా లేవని అన్నారు. కోల్ ఇండియాతో పోలిస్తే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని, శ్రమకు తగిన



ప్రతిఫలం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు పని స్వభావానికి అనుగుణంగా స్కిల్డ్, సెమీ స్కిల్డ్, హైలీ స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న ఈఎస్ఐ, నో వర్క్-నో పే అంశాలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే పీఎఫ్ చెల్లింపులను సకాలంలో కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని, వేతనాల చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వేతనాల పెంపు సహా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్, నాయకులు వీర స్వామి, అఫ్రోజ్ ఖాన్, మల్లయ్య, చంద్రశేఖర్, శ్రీను, నరసింహ, వినోద్, శివ, రాజేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల విద్యుత్ సమస్యల పరిష్కారానికి సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్ కృషి



**బూర్గంపాడు, జూన్ 9 (తెలంగాణ వాణి):**
శ్రీరాంపురం పాయం ఎస్టీ కాలనీ, చింతకుంట గ్రామాల విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్ మంగళవారం అశ్వాపురం రేంజర్ ఎం.ఎస్. అలీ సర్తాజ్‌ను కలిసి ఐటీడీఏ పీవో ఆదేశాల లేఖను అందజేశారు. ఈ సందర్భంగా రేంజర్ మాట్లాడుతూ, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపులో సహకారం అందిస్తామని తెలిపారు. సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవతో గతంలో శ్రీరాంపురం పాయం ఎస్టీ కాలనీకి రూ.25 లక్షల వ్యయంతో సుమారు రెండు కిలోమీటర్ల గ్రావెల్ రోడ్డు నిర్మించారని గుర్తుచేశారు. అలాగే మూడు గిరిజన గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు ఐటీడీఏ, అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గిరిజన గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లకు గ్రామస్థుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపురం పాయం ఎస్టీ కాలనీ, చింతకుంట గ్రామాలకు చెందిన గిరిజనులు పాల్గొన్నారు.



# అత్యధిక కాలం ఎన్నికైన ప్రధానిగా మోదీ శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్

**హైదరాబాద్:జూన్ 09 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
దేశ చరిత్రలో అత్యధిక కాలం ఎన్నికైన ప్రధానమంత్రిగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా శుభాకాం క్షలు తెలిపారు. ఇది ప్రధాని నాయకత్వంపై దేశ ప్రజలు ఉంచిన విశ్వాసానికి నిదర్శ నమని పేర్కొన్నారు. ఈ మేరకు లోక్ భవన్ మంగళవారం సాయంత్రం పత్రికా ప్రకటన విడుదల చేస్తుంది . ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం ఆర్థికాభివృద్ధి,డిజిటల్ విప్లవం,మౌలిక సదుపాయాల విస్తరణ, అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రతిష్ఠ పెంపు వంటి రంగాల్లో విశేష పురోగతి సాధించిందని గవర్నర్ శివ ప్రతాప్ పేర్కొన్నారు. జాతీయ ప్రయోజనాల పరిరక్షణలోనూ కేంద్ర ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందన్నారు. వికసిత్ భారత్--2047’ లక్ష్య సాధన దిశగా చేపడుతున్న కార్యక్రమాలు దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్ద నున్నాయని గవర్నర్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయ కత్వంలో భారత్ మరిన్ని విజయాలు సాధించి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. “తెలంగాణ ప్రజల తరపున ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఆయన నాయకత్వంలో దేశం మరింత ప్రగతి, సుసంపన్నత సాధించాలని ఆకాంక్షిస్తున్నాను”అని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రకటనలో పేర్కొన్నారు.

# మైనార్టీ యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది




మైనార్టీ యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమైన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మైనార్టీ సంక్షేమ శాఖ, తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ (టీజీఎంఎఫ్‌సీ) సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లిలోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ లో మెగా జాబ్ మేళా మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి అజారుద్దీన్ నగర ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మహ్మద్ అజారుద్దీన్ మాట్లాడుతూ.. మెగా జాబ్ మేళా విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్‌తో పాటు అన్ని విభాగాల అధికారులకు, భాగస్వామ్య సంస్థలను అభినందించారు. గత పదేళ్లలో అమలుకాని అనేక కార్యక్రమాలు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండేళ్లలోనే వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. మైనారిటీ వర్గాల అభ్యున్నతి, సాధికారత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు తదితర అన్ని మైనారిటీ వర్గాల యువతకు సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. జాబ్ మేళా ఉద్దేశ్యం కేవలం ఆఫర్ లెటర్లు అందించడం మాత్రమే కాదని, ప్రతి అభ్యర్థి ఉద్యోగంలో చేరే వరకు పూర్తి స్థాయిలో పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. భవిష్యత్తులో నిజామాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఇలాంటి మెగా జాబ్ మేళాలను నిర్వహించి మరింత మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మైనారిటీ గురుకులాల వైస్ చైర్మన్ ఫహీముద్దీన్ ఖురేషీ, మైనారిటీల సంక్షేమ శాఖ కార్యదర్శి బి. షఫీఉల్లా, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హందాన్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

ఈ జాబ్ మేళాలో 50 నుంచి 60 వరకు ప్రముఖ కంపెనీలు,హెచ్ఆర్ ప్రతినిధులు పాల్గొని ఉద్యోగ అవకాశాలు కల్పించారు. లాజిస్టిక్స్ అండ్ ఈ-కామర్స్, రిటైల్ అండ్ హాస్పిటాలిటీ, ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్, మాన్యుఫాక్చరింగ్ అండ్ అసెంబ్లీ, ఆటోమొబైల్ అండ్ మొబిలిటీ, నిర్మాణ, మౌలిక వసతులు, ఐటీఈఎస్ / బీపీఓ, కార్పొరేట్ అడ్మినిస్ట్రేషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్స్ అండ్ హెల్త్‌కేర్, మేనేజ్‌మెంట్, కామర్స్ వంటి సంస్థలు ఇందులో పాల్గొన్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 2 వేలమంది మైనారిటీ యువత ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు. ఉద్యోగ అవకాశాలతో పాటు కెరీర్ కౌన్సెలింగ్ సేవలు, స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల నమోదు ప్రక్రియ కూడా నిర్వహించారు .

# లారీ బైక్ ఢీకొని యువకునికి తీవ్ర గాయాలు



**ధర్మారం: జూన్ 09 (తెలంగాణ వాణి)**
ధర్మారం మండలంలోని దొంగతుర్తి గ్రామంలో మంగళవారం లారీ బైక్ ఢీకొన్న ఘటనలో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. దొంగతుర్తి గ్రామం వద్ద మంగళవారం కనగర్తి గ్రామానికి చెందిన ఎల్లంకి అనిల్ (32) అనే యువకుడు ద్విచక్ర వాహనంపై ధర్మారం వెళ్లి తిరిగి దొంగతుర్తి గ్రామానికి చేరుకునేసరికి ఎస్సీ కాలనీ రోడ్డు నుంచి గ్రామపంచాయతీ వద్ద ఉన్న సమ్మక్క మీదుగా వస్తుండగా పెద్దపల్లి ధర్మారం ఆర్ అండ్ బి రోడ్ ధర్మారం నుంచి పెద్దపల్లి వెళుతున్న లారీ అకస్మాత్తుగా ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టగా సదరు యువకుడు ద్విచక్ర వాహనం పైనుంచి క్రింద పడటంతో అతని తలకు తీవ్ర దెబ్బలు తగిలి తీవ్రంగా రక్తస్రావం జరగగా స్థానిక సర్పంచ్ కొడారి మంగ, సర్పంచ్ మూల మల్లేశం, తో పాటు స్థానికులు ఆ యువకుడ్ని 108 అంబులెన్స్ లో పెద్దపెల్లి లోని ప్రభుత్వ దావకాణకు తరలించి అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ తరలించారు. గాయపడ్డ అనిల్ పరిస్థితి విషమంగా మారింది. ఇట్టి సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ప్రమాదానికి గల కారణాలు సేకరిస్తున్నామని ధర్మారం ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# ఎస్సీ కార్పొరేషన్ భూములపై మంత్రి అడ్లూరి ఆగ్రహం..



గుండ్లపోచంపల్లి--మైసమ్మగూడ శివార్లలో ఎస్సీ కార్పొరేషన్‌కు చెందిన భూముల కబ్జా వ్యవహారం మరోసారి రాజకీయ దుమారం రేపుతోంది. కబ్జాకు గురైన 49 ఎకరాల 20 గుంటల భూములను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం పరిశీలించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దళిత విద్యార్థుల భవిష్యత్తు కోసం 1991లో సర్వే నంబర్ 509లో 49 ఎకరాల 20 గుంటల భూమిని ఎస్సీ కార్పొరేషన్‌కు కేటాయించారని గుర్తు చేశారు. అయితే గత పాలకుల అండదండలతో కొందరు ప్రభావశీలులు ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలను ఆక్రమించి కోట్ల రూపాయల సామ్రాజ్యాలు నిర్మించుకున్నారని విమర్శించారు.”కబ్జా చేసిన వారి పేర్లు చెప్పి నా స్థాయిని తగ్గించుకోను. కానీ దళితుల హక్కులను హరించిన వారిని మాత్రం వదిలిపెట్టే ప్రసక్తే లేదు” అంటూ మాజీ మంత్రి మల్లారెడ్డిని ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు.

దళితుల కోసం కేటాయించిన భూములను ఆక్రమిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టం చేసిన మంత్రి.. గుండ్లపోచంపల్లిలోని 49.20 ఎకరాల భూమిని వెంటనే సర్వే చేసి ఎస్సీ కార్పొరేషన్‌కు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వ భూములు, రైతుల భూములను కబ్జా చేయాలని చూసే భూ బకాసురులపై ఉక్కుపాదం మోపుతామని, ఎంతటి రాజకీయ పలుకుబడి ఉన్నా ఉపేక్షించబోమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హెచ్చరించారు. మంత్రి వెంట మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, జిల్లా కలెక్టర్ మనూ చౌదరి, మాజీ డీసీసీ హరివర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు, గుండ్లపోచంపల్లి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సాయి పేట శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రమణ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తు బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి : మాజీ ఎమ్మెల్యే

నడిగూడెం : గాలి, వానల కారణంగా నష్టపోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం గుర్తించి తక్షణమే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కోరారు. మండలంలోని కాగిత రామచంద్రాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకన్న ఇల్లు ఇటీవల కురిసిన గాలి, వానల కారణంగా దెబ్బతినడంతో మంగళవారం మాజీ ఎమ్మెల్యే సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన ప్రతికుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాల్సిన బాధ్యత ఉందన్నారు. బాధితులను గుర్తించి వెంటనే నష్టపరిహారం అందజేయడంతో పాటు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ప్రకృతి విపత్తుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, పార్టీ తరఫున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలి : కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

సదాశివ నగర్ (రామారెడ్డి) : జిల్లాలో ఒక్క పూరి గుడిసె కూడా లేకుండా “పూరిగుడిసెలు లేని జిల్లాగా” కామారెడ్డిని తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. రామారెడ్డి మండలంలోని వడ్డెర కాలనీ సందర్శించి పూరిగుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన కుటుంబాలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల పరిధిలో పర్యటించిన సందర్భంగా పూరిగుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల పరిస్థితిని పరిశీలించిన జిల్లా కలెక్టర్, గృహ సౌకర్యం లేని అర్హుల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి ప్రభుత్వ నిబంధనల మేరకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.
రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి పూరి గుడిసెలో ఉన్నవారిని గుర్తించి వారికి ఇళ్లు మంజూరు చేయాలని, పేమెంట్ సమస్యలు తలెత్తితే స్త్రీనిధి ద్వారా రుణాలు మంజూరు చేయాలని అన్నారు. నిజమైన లబ్ధిదారులను గుర్తించడంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా గ్రామస్థాయిలో సమగ్ర సర్వే



నిర్వహించాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబం ప్రభుత్వ గృహ పథకాల ప్రయోజనం పొందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పనులు వేగవంతం చేయాలని, లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక, పరిపాలనా సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూ.సం హౌసింగ్ విజయపాల్ రెడ్డి, వీ.సా, సర్పంచ్ బండి ప్రవీణ్, ఎంపీడీవో నాగేశ్వర్ రావ్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌తో కార్తికేయ సినిమా



మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఎప్పటినుండో ఓ కథ రెడీ చేస్తున్నారు. అదే లార్డ్ కార్తికేయ సుబ్రహ్మణ్య స్వామి కథ. ఈ సినిమాకు గాడ్ ఆఫ్ వార్ అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసినట్టు వార్తలు ఎప్పటినుండో వినిపిస్తున్నాయి. అయితే ఈసినిమాను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో చేస్తున్నట్టు లాంగ్ బ్యాక్ ఒక అనౌన్స్ మెంట్ కూడా ఇచ్చారు. హ్యాట్రిక్స్ హిట్స్ తర్వాత అల్లు అర్జున్– త్రివిక్రమ్ కాంబోలో ఒక భారీ మైథలాజికల్ చిత్రానికి శ్రీకారం చుట్టారు. కాని పుష్ప హిట్ తర్వాత త్రివిక్రమ్ సినిమా నుండి బన్నీ స్టెప్ అవుట్ అయ్యాడు. ఆ ప్లేస్ లోకి జూనియర్ ఎన్టీఆర్ వచ్చి చేరాడు. భారీ విజువల్స్, గ్రాండ్ సెట్స్, గ్లోబల్ స్టాండర్డ్స్‌తో రూ.1000 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమా ఉంటుందని ఇండస్ట్రీ సర్కిల్స్ లో వినిపించింది. త్రివిక్రమ్ మార్క్ షార్ప్ డైలాగ్స్, మైథలాజికల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమాను ప్రపంచ స్థాయి ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందించనున్నారని టాక్ నడిచింది. అయితే ఇటీవల ఈ కథ మళ్లీ అల్లు అర్జున్ కాంపౌండ్ లోకి వచ్చిందని బాలీవుడ్ నుండి ఫీలర్లు వదిలారు. దాంతో ఈ సినిమాపై గందరగోళం నెలకొంది.

# టాక్సిక్ కోసం యష్ క్రేజీ మేకోవర్..



పాన్ ఇండియా స్టార్, అందులోనూ రాకింగ్ స్టార్ యష్ అనగానే.. ఆ పొడవాటి జుట్టు, గుబురు గడ్డం, ఊరమాస్ లుక్ టక్కున కళ్లముందు మెదులుతాయి. కేజీఎఫ్ సిరీస్ నుంచి దాదాపు ఎన్నో ఏళ్లుగా అదే లుక్ మైంటైన్ చేసిన యష్.. ఎట్టకేలకు ఆ ఐకానిక్ స్టైల్‌కి ఎండ్ కార్డ్ వేశాడు. గీతూ మోహన్‌దాస్ డైరెక్షన్‌లో వస్తున్న తన అప్‌కమింగ్ మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్–అప్స్' కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు. జుట్టు, గడ్డం ట్రిమ్ చేయించుకుంటూ న్యూ లుక్‌లోకి మారుతున్న ఓ మేకింగ్ వీడియోను తాజాగా రిలీజ్ చేయగా.. ఇప్పుడది సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అందులో తన భార్య రాధికా పండిట్ యష్ గడ్డాన్ని పట్టుకుని.. "ఫైనల్లీ.. ఈ గడ్డానికి, జుట్టుకి విముక్తి దొరికింది" అంటూ ఎమోషనల్ అవ్వడం ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది. యష్ క్లీన్ షేవ్ లుక్ బయటకు రావడంతో.. ఈ సినిమాలో అతడు డబుల్ రోల్ చేస్తున్నాడనే ప్రచారానికి ఆజ్యం పోసినట్టైంది. రీసెంట్‌గా ఫిబ్రవరి 21న విడుదలైన పోస్టర్‌లో యష్ 'టికెట్' అనే కుర్రాడి పాత్రలో కనిపించాడు. ఈ మేకోవర్ వీడియో ఆ క్యారెక్టర్ కోసమే. అంతకుముందు జనవరి 8న తన బర్త్‌డే రోజున 'రాయ' అనే మరో లుక్‌ను రిలీజ్ చేశాడు. దీంతో సినిమాలో యష్ రెండు డిఫరెంట్ రోల్స్ ప్లే చేస్తున్నట్లు దాదాపు క్లారిటీ వచ్చేసింది. ఇదంతా ఒకెత్తయితే.. టీజర్‌లో కొన్ని సెకన్ల పాటు కనిపించిన ఓ మిస్టరీ 'జోకర్' క్యారెక్టర్ మరో ఎత్తు. ఆ క్లౌన్ మేకప్‌లో ఉన్నది యష్ మూడో అవతారమా? లేక కథను మలుపుతిప్పే ఏదైనా సింబాలిక్ క్యారెక్టరా? అంటూ ఫ్యాన్స్ బాగా చర్చించుకుంటున్నారు. సినిమా రిలీజ్ అయ్యేలోపు ఈ పజిల్‌ను సాల్వ్ చేసే పనిలో పడ్డారు నెటిజన్లు. ఈ పీరియడ్ గ్యాంగ్‌స్టర్ డ్రామాలో భారీ తారాగణమే ఉంది. రుక్మిణి వసంత్ (మెలిస్సా), నయనతార (గంగ), కియారా అద్వానీ (నాడియా), హుమా ఖురేషీ (ఎలిజబెత్), తారా సుతారియా (రెబెక్కా) లాంటి స్టార్స్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, యశ్ హోమ్ బ్యానర్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఒకేసారి షూట్ చేయడం విశేషం. రాజీవ్ రవి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. రవి బస్రూర్, విశాల్ మిశ్రా, తనిష్క్ బాగ్చీ మ్యూజిక్ ఇస్తున్నారు. ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్‌గా పనిచేస్తున్నాడు. ముఖ్యంగా హాలీవుడ్ స్టంట్ మాస్టర్ జేజే పెర్రీ యాక్షన్ సీక్వెన్స్ డిజైన్ చేయడం సినిమాపై క్యూరియాసిటీని పెంచుతోంది.

# ప్రత్యేకమైన వ్యక్తిగా నేను భావిస్తా: రాణీ ముఖర్జీ



రణ్‌భీర్ కపూర్ తన ఇష్టమైన నటి రాణీ ముఖర్జీ 30 వసంతాల ప్రస్థానాన్ని సెలబ్రేట్ చేయటానికి భారతీయ సినీ పరిశ్రమ కలిసి ముందుకు రావటం చూసి చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రణ్‌భీర్ కపూర్ మాట్లాడుతూ "రాణీ ముఖర్జీ సావరియా చిత్రంలో నాతో కలిసి నటించారు. నేనెంతో కష్టపడి నటించానని నాకు చెప్పి ప్రోత్సహించిన మొదటి వ్యక్తి తనే. నాకు, ఆమె జరిగిన సంభాషణను నేను మరచిపోలేను. నాకు అవసరమైన సమయంలో ఆమె మాటలు నాలో ఆత్మ విశ్వాసాన్ని నింపాయి. నేను రాణి ముఖర్జీని దగ్గరగా గమనించాను. నేను రాణి వర్క్‌ను చాలా దగ్గరగా గమనించాను. ఆమె గ్రేస్, ఛార్మ్, తెలివితేటలకు ముగ్ధుడినయ్యాను. రాణీ ముఖర్జీ తన 30ఏళ్ల సినీ ప్రయాణాన్ని సెలబ్రేట్ చేసుకోవటం నిజంగా అద్భుతం. రాణి ముఖర్జీ ఎప్పటికీ ప్రత్యేకమైన వ్యక్తిగా నేను భావిస్తాను.

## ప్రెగ్నెన్సీ పుకార్లపై అవికా గోర్ ఫైర్..

# నిజం ఇదే అంటూ క్లారిటీ ఇచ్చిన నటి



సోషల్ మీడియాలో తన గురించి వైరల్ అవుతున్న ప్రెగ్నెన్సీ వార్తలపై నటి అవికా గోర్ గట్టిగా స్పందించింది. ఎలాంటి ఆధారం లేకుండా తన వ్యక్తిగత జీవితాన్ని లక్ష్యంగా చేసుకుని తప్పుడు ప్రచారాలు చేయడంపై ఆమె అసహనం వ్యక్తం చేసింది. నెటిజన్లలో చక్కర్లు కొడుతు న్న ఈ రూమర్స్‌లో ఏమాత్రం నిజం లేదని స్పష్టం చేసిన అవికా, ఇలాంటి నిరాధార వార్తలను నమ్మవద్దని అభిమానులను కోరింది. ఈ సందర్భంగా అవికా మాట్లాడుతూ, "నా గురించి వస్తున్న ప్రెగ్నెన్సీ రూమర్స్ అన్నీ పూర్తిగా ఫేక్. అలాంటిదేమీ జరగలేదు. దయచేసి అబద్ధపు వార్తలను నమ్మకండి" అంటూ స్పష్టమైన క్లారిటీ ఇచ్చింది.

అయితే అదే సమయంలో ఆమె మరో ఆసక్తికర వ్యాఖ్య చేసింది. "ఇంకో నిజమైన వార్త మాత్రం ఉంది. అది ఏంటో త్వరలోనే అందరితో పంచుకుంటాం" అని చెప్పడంతో, ఆమె నుంచి రాబోయే గుడ్ న్యూస్ ఏంటన్న ఆసక్తి ఒక్కసారిగా పెరిగింది. ఈ కామెంట్స్‌తో సోషల్ మీడియాలో మరోసారి చర్చ మొదలైంది. టెలివిజన్ రంగం నుంచి సినిమా ఇండస్ట్రీకి విజయవంతంగా అడుగుపెట్టిన అవికా గోర్, తన నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఇటీవల ఆమె వ్యక్తిగత జీవితం కూడా వార్తల్లో నిలుస్తోంది. 2025లో తన దీర్ఘకాల బాయ్‌ఫ్రెండ్ మిలింద్ చాంద్వానితో అవికా వివాహ బంధంలోకి అడుగుపెట్టింది. హైదరాబాద్‌లో ఒక స్నేహితుడి పార్టీ సందర్భంగా పరిచయం అయిన వీరి స్నేహం క్రమంగా ప్రేమగా మారింది. జూన్ 2025లో నిశ్చితార్థం చేసుకున్న ఈ జంట, ఆ తర్వాత తమ బంధాన్ని మరింత బలపర్చుకుంది. ఇద్దరూ కలిసి 'పతి పత్నీ ఔర్ పంగా' అనే షోలో పాల్గొనడం అప్పట్లో హాట్ టాపిక్‌గా మారింది.

ఆ షో సెట్స్‌లోనే వీరు వివాహం చేసుకోవడం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారి తీసింది. పెళ్లి తర్వాత కూడా అవికా తన కెరీర్‌పై పూర్తి దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రెగ్నెన్సీ పుకార్లకు ఫుల్ స్టాప్ పెట్టిన అవికా, తాను త్వరలో చెప్పబోయే మరో నిజమైన వార్త ఏమిటన్న దానిపై అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఆ గుడ్ న్యూస్ ప్రొఫెషనల్ జీవితానికి సంబంధించినదా? లేక వ్యక్తిగత జీవితానికి సంబంధించినదా? అన్నది తెలియాలంటే మరికొంత కాలం వేచి చూడాల్సిందే.

# సినిమా

# ఇంతవరకూ ఒక్క హిట్టు పడలేదు



ఎవరు ఏ రంగాన్ని ఎంచుకున్నప్పటికీ, అందులో రాణించాలంటే ప్రతిభ ఉండాలి. టాలెంట్ ఒక్కటి ఉంటే సరిపోతుందా అంటే, కొంచెం అదృష్టం కూడా ఉండాలనుకోండి అనే సమాధానం వస్తుంది. అదృష్టం అనే విషయంలో ఎవరి అభిప్రాయాలు వాళ్లకి ఉంటాయి. కాకపోతే అదృష్టం అనే దాని గురించి అప్పుడప్పుడు నమ్మవలసి వస్తుంటుంది. అందుకు కారణాలు .. కళ్లముందు కనిపించేవే అని చెప్పాల్సి ఉంటుంది. ఆశించినస్థాయిలో గుర్తింపు రానప్పుడు .. విజయాలు అందనప్పుడు .. అదృష్టం లేదని చెప్పుకుంటూ ఉంటారు. అలాంటి అదృష్టాన్ని వెతికి పట్టుకునే పనిలో ఉంటారు. ప్రస్తుతం భాగ్యశ్రీ బోర్సే అదే పనిలో ఉందని అంటున్నారు. ఇప్పుడున్న కథానాయికలలో గ్లామరస్ బ్యూటీ ఎవరంటే కుర్రకారు ఠకీమని చెప్పే మాట భాగ్యశ్రీ బోర్సే. తుమ్మెదల్లాంటి కళ్లతో మనసులు దోచే ఈ సుందరికి ఇంతవరకూ హిట్టు పడలేదు. ఆమె అభిమానులు బెంగపెట్టుకోవడంలోని అసలు కారణం ఇదే. ఈ నేపథ్యంలో ఆమె అఖిల్ సరసన నాయికగా 'లెనిన్' సినిమా చేస్తోంది. మురళీ కిశోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను, అన్నపూర్ణ – సితార సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'మే'లో ఈ సినిమాను విడుదల చేసే ఆలోచనలో ఉన్నారు. తమన్ సంగీతాన్ని సమకూర్చిన ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. భాగ్యశ్రీ గ్లామర్ ఈ సినిమాకి ప్రత్యేకమైన ఆకర్షణగా నిలుస్తుందని అంటున్నారు. ఈ సినిమాతోనైనా ఆమెకి అదృష్టం కలిసొస్తుందేమో చూడాలి మరి.

# రెండు భాగాలుగా 'స్వయంభు'



యువ హీరో నిఖిల్ సిద్ధార్థ్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా స్వయంభుపై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం 2026 ఏప్రిల్ 10న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించడంతో సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది. తాజాగా ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయనున్నట్లు నిఖిల్ స్వయంగా వెల్లడించడం విశేషం. కథ, విజువల్ గ్రాండియర్ దృష్ట్యా 'స్వయంభు'ను రెండు పార్ట్‌లుగా తీసుకురావాలని చిత్ర బృందం నిర్ణయించింది. ఈ ప్రకటనతో అభిమానుల్లో ఆసక్తి మరింత రెట్టింపైంది. ఈ సినిమాలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్ , నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్, భావోద్వేగాలతో కూడిన కథగా ఈ చిత్రం రూపొందుతోంది. భారీ బడ్జెట్‌తో అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో సినిమా రూపొందుతున్నట్లు సమాచారం. 'స్వయంభు'తో పాటు నిఖిల్ చేతిలో మరికొన్ని క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. దర్శకుడు చందూ మొండేటి తెరకెక్కిస్తున్న సెన్సేషనల్ సీక్వెల్ కార్తికేయ 3పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. అలాగే రామ్ వంశీ కృష్ణ దర్శకత్వంలో రూపొందుతున్న ది ఇండియా హౌస్ చిత్రం కూడా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ చిత్రాలు నిఖిల్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే అవకాశముంది. కేవలం వెండితెరపైనే కాకుండా, ఇప్పుడు నిఖిల్ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై కూడా తన ముద్ర వేయడానికి సిద్ధమవుతున్నాడు. త్వరలోనే ఒక వెబ్ సిరీస్‌తో ఓటీటీ ఎంట్రీ ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించాడు. విభిన్న కథాంశాలు, కొత్త కాన్సెప్ట్‌లతో ముందుకు సాగుతున్న నిఖిల్, తన కెరీర్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లే దిశగా అడుగులు వేస్తున్నాడు.

# బాలీవుడ్ వర్సెస్ టాలీవుడ్

హైదరాబాద్,: సినిమా ఇండస్ట్రీలో సక్సెస్ లను సాధించిన హీరోకి క్రేజ్ భారీ రేంజ్ లో మార్కెట్ ఉంటుంది. వాళ్ల నుంచి వచ్చిన సినిమాలను ప్రేక్షకులు అలరించడమే కాకుండా వాళ్ళు కనిపిస్తే చాలు వాళ్ళతో ఫోటోలు దిగడానికి కూడా ఎగబడిపోతుంటారు. ఇక ఇలాంటి క్రమంలోనే మన హీరోలు గత 10 సంవత్సరాల క్రితం వరకు తెలుగు సినిమాలకే పరిమితమయ్యారు. కానీ ఎప్పుడైతే బాహుబలి సినిమా వచ్చిందో అప్పటినుంచి పాన్ ఇండియా స్థాయిలో మన హీరోలు సినిమాలను చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు? ఇక ఇప్పటివరకు మన హీరోలు టాప్ లో ఉండాలనే ఆలోచిస్తున్నారు. కానీ బాలీవుడ్ హీరో అయిన రణ్వీర్ సింగ్ దూరంధర్ సినిమాతో సైతం 1000 కోట్ల మార్కెట్ ను దాటేశాడు. కాబట్టి బాలీవుడ్ హీరోలు మరోసారి ఊపందుకునే ప్రయత్నంలో ఉన్నారు. అలాంటి సందర్భంలో వారిని తక్కువ అంచనా వేసి చూడకూడదు. మన ప్రయత్నంలో మనం ఉండాలి అలాగే వాళ్ళ కంటే బెటర్ సినిమాలను చేసి సూపర్ హిట్లను సాధించడానికి తీవ్రమైన కృషి చేయాలి. ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన కూడా మళ్లీ మన హీరోలు బీట్ చేసి వాళ్ళు ముందుకు దూసుకెళ్లే ప్రమాదం కూడా ఉంది?కాబట్టి ప్రతి విషయంలో మన వాళ్ళు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తే మంచిదని మరి కొంతమంది సినిమా మేధావులు సైతం మన హీరోలను, దర్శకులను హెచ్చరిస్తున్నారు. ఇక ఇలాంటి క్రమంలోనే వీళ్ళు ఎలాంటి సక్సెస్ ను సాధిస్తారు. తద్వారా వీళ్ళకంటూ ఒక ఐడెంటిటీ క్రియేట్ అవుతుందా? లేదా అనేది తెలియాలంటే మాత్రం మరికొద్ది రోజులు వెయిట్ చేయాల్సిందే? ఖాన్ త్రయం పని అయిపోయినప్పటికి నెక్స్ట్ జనరేషన్ బాలీవుడ్ హీరోలందరు కూడా మంచి కాన్సెప్ట్ లను ఎంచుకొని సినిమాలు చేస్తున్నారు. కాబట్టి మన హీరోలు సైతం చాలా చాకచక్యంగా వ్యవహరిస్తూ కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలను చేస్తూ తెలుగు ఇండస్ట్రీ స్థాయిని పెంచాల్సిన పరిస్థితి అయితే ఏర్పడింది? ఇక ఏది ఏమైనా కూడా ఇండియాలో ఇప్పుడున్న స్టార్ డైరెక్టర్లందరు మన హీరోల వైపే మొగ్గుచూపుతున్నారు. మన వాళ్ళతో సినిమాలను చేస్తే వాళ్లకు కూడా గొప్ప పేరు వస్తుందని ఆలోచిస్తున్నారు

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavani1@gmail.com